www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
31 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:318

# విశాల భారతి

తెలుగు దినపత్రిక






# మహిళలకు కాంగ్రెస్ రక్షాబంధన్ కానుక

కర్ణాటకలో "గృహలక్ష్మి" పథకం ప్రారంభించిన రాహుల్
మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం
కాంగ్రెస్ హామీలు కేవలం పథకాలే కాదు..సమర్ధవంతమైన పాలనకు నమూనా
ప్రియాంక గాంధీ రాఖీ కట్టిన రోజే 'గృహలక్ష్మి' ప్రారంభం కావడం చాలా సంతోషం
మహిళల బ్యాంకు అకౌంట్లల్లో ప్రతినెలా రూ.2000 జమ
1.28 కోట్ల మంది మహిళలకు లబ్ధి
అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పథకం అమలు
కేంద్రంలోని మోదీ సర్కార్ కోటీశ్వరుల కోసం పని చేస్తోంది

**బెంగళూరు,విశాలభారతి:** కర్ణాటకలో అధికార కాంగ్రెస్ మహిళలకు రాఖీ కానుక ఇచ్చింది. ఎన్నికల్లో హామీల్లో ఒకటైన "గృహలక్ష్మి" పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మైసూరులో బుధవారంనాడు మైసూరులో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక మీద బటన్ నొక్కి ఈ నిధులను లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళా సాధికారతకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఐదు హామీలు కేవలం పథకాలే కాదని, సమర్ధవంతమైన పాలనకు నమూనా అని అన్నారు. ఐదు హామీల్లో ఒక్కటి మినహా నాలుగు హామీలు మహిళా సాధికారతకు ఉద్దేశించినవేనని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చిందో ఆ హామీలను నెరవేర్చేందుకు పార్టీ నాయకత్వం కట్టుబడి ఉందన్నారు. ఈరోజు ఈ బటన్ నొక్కిన వెంటనే కోట్లాది మంది మహిళల బ్యాంకు అకౌంట్లలో నేరుగా రూ.2000 చొప్పున జమ అవుతాయని చెప్పారు. ఇప్పటికే హామీ ఇచ్చిన మేరకు కర్ణాటకలోని మహిళలందరికి శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతే తమ పథకాల ప్రధాన ఉద్దేశమని రాహుల్ స్పష్టం చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా 1.28 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు.

**రూ.50,000 కోట్లు ఖర్చుతో హామీల అమలు**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలనే రాజకీయ సంకల్పం తమ ప్రభుత్వానికి ఉందన్నారు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. తాము ఇచ్చిన ఐదు హామీల అమలుకు

..మిగతా 2 లో

### మహిళల శ్రేయస్సు, అభ్యున్నతి కోసం కృషి

ఈ సందర్భంగా హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరి ప్రియాంక గాంధీ ఈరోజు రాఖీ కట్టిందని, ఇదే రోజు తన చేతుల మీదుగా 'గృహలక్ష్మి' పథకం ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కోటీశ్వరుల కోసం పని చేస్తోండగా.. కర్ణాటకలోని తమ ప్రభుత్వం మాత్రం పేదలు, బలహీనుల వర్గాలు, మహిళల శ్రేయస్సు, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు.

# మల్కపేట రిజర్వాయర్‌కు చెన్నమనేని రాజేశ్వర్ రావు పేరు

**- సీఎం కేసీఆర్ నిర్ణయం**

**హైదరాబాద్,విశాలభారతి:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సీనియర్ రాజకీయవేత్త, దివంగత చెన్నమనేని రాజేశ్వర్ రావు శత జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన చేసిన సామాజిక సేవను గుర్తిస్తూ.. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలో సాగు, తాగునీరు అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 9 (మల్కపేట రిజర్వాయర్‌తో పాటు దాని పరిధిలోని కాల్వలకు మిడ్ మానేర్ నుంచి అప్పర్ మానేర్ దాకా) కు చెన్నమనేని రాజేశ్వర్ రావు పేరు పెడుతూ



సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు

..మిగతా 2 లో

# అధీర్ రంజన్ చౌదరికి ఊరట

**సస్పెన్షన్ రద్దు**

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన కాంగ్రెస్ పార్టీ విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి కి ఉపశమనం కలుగనుంది. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను రద్దు చేయనున్నట్టు తెలుస్తోంది. అధీర్ సస్పెన్షన్ వేటుపై విచారణ జరుపుతున్న పార్లమెంటరీ హక్కుల కమిటీ ముందు ఆయన బుధవారంనాడు హాజరయ్యారు. కమిటీ ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. పార్లమెంటులో తాను ఉద్దేశపూర్వకంగా వ్యవహరించలేదని, తన ప్రవర్తన అభ్యంతరంగా అనిపిస్తే విచారం వ్యక్తం చేస్తున్నానని అధీర్ రంజన్ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. కాగా, చౌదరి ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై కమిటీ సంతృప్తి చెందిందని, ఆయన సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని లోక్‌సభ స్పీకర్‌కు సిఫారసు చేయనుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. స్పీకర్ కోరుకుంటే శీతాకాల సమావేశాలకు ముందే చౌదరిపై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించవచ్చని అంటున్నారు.

**అధీర్ రంజన్ స్పందన..**

సస్పెన్షన్ వ్యవహారంపై స్పీకర్ త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్టు అధీర్ రంజన్ తెలిపారు. "నా వాదన వినిపించేందుకు కమిటీ చైర్మన్ అవకాశం ఇచ్చారు. నా శక్తివంచన లేకుండా కమిటీకి వివరణ ఇచ్చాను. కమిటీ సైతం నాపై ఉన్న సస్పెన్షన్ రద్దు చేస్తుందని అనుకుంటున్నాను. కమిటీ నిబంధనల ప్రకారం సమావేశంలో జరిగిన అన్ని విషయాలు బయటకు వెల్లడించలేను. తుది నిర్ణయం స్పీకర్ చేతిలోనే ఉంటుంది. త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నాను" అని అధీర్ రంజన్ చెప్పారు.



# నేనే లోకల్

**ఎర్రబెల్లి నాన్ లోకల్**

- ఇక మీ ఆగడాలు సాగవ్...
- పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా..
- తప్పుడు ఆరోపణలతో ప్రజల మనసు మార్చలేరు
- బెదిరింపు రాజకీయాలకు భయపడం
- ప్రజలకు సేవ చేసేందుకే వచ్చాం
- 30 ఏళ్లుగా సేవలు చేస్తున్నాం.. ఇకమీదట చేస్తాం
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- వేల కోట్లు వదిలి.. ప్రజలకు సేవ చేసేందుకే అమెరికా వదిలి వచ్చా
- ప్రజల్లో తమకున్న క్లీన్ ఇమేజ్ ని తగ్గించేందుకు ఎర్రబెల్లి 'స్థానికత' ఆరోపణలు



పాలిట్రిక్స్ 3లో



# కాంగ్రెస్ తో ఎంగేజ్ మెంట్ పెళ్లికి ఇంకా టైమ్ ఉంది

- కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే విజయం ఖాయం

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో కలసి పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ. అయితే ప్రస్తుతం తమ రిలేషన్ ఎంగేజ్ మెంట్ స్టేజ్ లో ఉందని పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. కాంగ్రెస్ తో తాము కలిస్తే తమ విజయం ఖాయమంటున్నారు నారాయణ. ఓట్ల ప్రాతిపదికన కాకుండా ఒకరికి ఒకరు అవసరం అనే అంశంపై చర్చలు జరుగుతున్నాయని అన్నారు. అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ మార్పుతో తెలంగాణలో బీజేపీ పనైపోయిందని అన్నారు నారాయణ. ఏపీలో కూడా తమకు బలం ఉందని, టీడీపీ, కమ్యూనిస్టులు కూటమిగా పోటీ చేస్తే ఏపీలో వైసీపీ సర్కార్ బ్రేక్ అవుతుందన్నారు. చంద్రబాబు 'ఇండియా' కూటమిలోకి రావాలని అన్నారు. అవినాష్‌రెడ్డి జైలులో ఉండాల్సిన సందర్భంలో, జగన్ ఢిల్లీకి

..మిగతా 2 లో



# వంట గ్యాస్, పెట్రో రేట్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ లేదు'

కుటుంబ పాలన చేసే బీఆర్ఎస్.. కేంద్రంపై మాట్లాడటం హాస్యాస్పదం
అధికార పార్టీ నేతల తీరు గురివింద గింజ తీరుగా మారింది
కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ నేతలకు గ్యాస్ ధరలపై మాట్లాడే నైతిక హక్కు లేదని.. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. అధికార పార్టీ నేతల తీరు గురివింద గింజ తీరుగా మారిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తే.. కేసీఆర్ ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. ఉల్టా చోర్ కొత్వాల్ డాటే అన్నట్లుగా.. ముఖ్యమంత్రి తీరుందని ఎద్దేవా చేశారు. సీఎం చేతిలో ఉన్న అన్ని విభాగాల ఛార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కుటుంబ పాలన చేసే బీఆర్ఎస్.. కేంద్రంపై మాట్లాడటం హాస్యాస్పదమని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమైనా పర్వాలేదు కానీ.. మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే పార్టీ భారత్ రాష్ట్ర సమితి అని ధ్వజమెత్తారు. తెలంగాణలో భూములను ఇష్టానుసారంగా అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు భూములు ఇవ్వకుండా పంచుకున్నారని ఆరోపించారు. రోజువారీ ఖర్చులకూ భూములు అమ్ముతున్న పరిస్థితి ఉందని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా 6 నెలల సమయం ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే మద్యం టెండర్లను పిలిచిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మరోవైపు బెల్ట్ షాపులు 24 గంటలు, 365 రోజులు ఉండేలా.. బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. మద్యం ఆదాయం లేనిదే.. ఉద్యోగాలకు జీతాలివ్వలేని పరిస్థితి వచ్చిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో మార్పు రావాలని.. అది బీజేపీతోనే సాధ్యమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు



# మల్కపేట రిజర్వాయర్‌కు చెన్నమనేని రాజేశ్వర్ రావు పేరు

మొదటిపేజీ తరువాయి

సామాజిక సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ మొదటి తరం రాజకీయవేత్తగా, నిరంతరం ప్రజల కోసం పోరాడిన గొప్పనేత చెన్నమనేని రాజేశ్వర్ రావు అని కొనియాడారు. తెలంగాణ రైతాంగం కోసం ఆనాటి కాలంలోనే వరద కాల్వ కోసం, ఎత్తిపోతల పథకాల కోసం పోరాడిన చరిత్ర ఆయనది. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల నుంచి అత్యంత ప్రజాదరణ కలిగిన నేత. పలు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచి ఆ ప్రాంత ప్రజల సాగు, తాగునీరు కష్టాలను తీర్చడానికి ఎత్తి పోతల పథకం కోసం చెన్నమనేని రాజేశ్వర్ రావు ఎన్నో పోరాటాలు చేశారు. నాటి వారి ఆకాంక్షలను ప్రతిఫలించే విధంగా స్వరాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్టులను ఎత్తిపోతల పథకాలను నిర్మించుకున్నాం. తెలంగాణ రైతాంగం నేడు దేశం గర్వించే స్థాయిలో పంటలు పండిస్తున్నారు. వారు ప్రజాప్రతినిధిగా పనిచేసిన ఆ ప్రాంత ప్రజలకు కాళేశ్వరం పథకంలో భాగంగా నిర్మించిన ప్యాకేజీ 9 ద్వారా సాగునీరు అందుతున్నది. మిడ్ మానేర్ (ఎస్ఆర్ఆర్) నుంచి ఎత్తిపోతల ద్వారా అప్పర్ మానేర్ దాకా నీటి సరఫరా జరుగుతున్నది. ఈ నేపథ్యంలో నాటి వారి కృషిని గుర్తిస్తూ, గౌరవిస్తూ, మల్కపేట రిజర్వాయర్‌కు దాని పరిధిలోని ఎత్తిపోతల పథకానికి మొత్తంగా ప్యాకేజీ 9కు చెన్నమనేని రాజేశ్వర్ రావు పెట్టడం జరిగింది అని సీఎం కేసీఆర్ తెలిపారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నది.

# కాంగ్రెస్ తో ఎంగేజ్ మెంట్ పెళ్లికి ఇంకా టైమ్ ఉంది

మొదటిపేజీ తరువాయి

వచ్చి బీజేపీ పెద్దలను కలవగానే అంతా మారిపోయిందన్నారు. ఎన్నికల కోసమే గ్యాస్ ధర రూ.200 తగ్గించారని మండిపడ్డారు నారాయణ. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఆయన హయాంలో రూ.1200లకు పెరిగిన గ్యాస్ ధరను 2014లో ఉన్న ధర కంటే తక్కువకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల తగ్గింపు ఆపద మొక్కుల ప్రయత్నమేనని ఎద్దేవా చేశారు. వందే భారత్ రైలు స్పీడ్ కంటే వేగంగా దేశంలో మోదీ గ్రాఫ్ పడిపోతోందని చెప్పారు నారాయణ. అయితే విదేశాల్లో మోదీ గ్రాఫ్ పెరుగుతోందని, ఆయన అక్కడ పోటీ చేస్తే గెలుస్తారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- కర్ణాటక పాలన రిపీట్ చేస్తాం
- మా మాట శిలాశాసనం
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:** పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంబడే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ట్వీట్‌లో ఏముందంటే.. ''చేతి గుర్తు మా చిహ్నం. చేసి చూపించడమే మా నైజం. ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కర్ణాటక ప్రజలకు ఇచ్చిన 5 హామీల్లో నాలుగింటిని నెరవేర్చి చరిత్ర సృష్టించాం. 'కారు'కూతలు రావు. 'జుటా' మాటలు లేవు. మా మాట శిలాశాసనం. మా బాట ప్రజా సంక్షేమం.. వస్తున్నాం తెలంగాణలోనూ. అమలు చేస్తున్నాం ఇచ్చిన హామీలను. మోసుకొస్తున్నాం చిరునవ్వులను. జై కాంగ్రెస్!! జై తెలంగాణ!!.'' అంటూ రేవంత్ పేర్కొన్నారు

# రక్షాబంధన్ కానుక

మొదటిపేజీ తరువాయి

రూ.50,000 కోట్లు ఖర్చవుతాయని తెలిపారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పథకం అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారెంటీల్లో ఇప్పటికే మూడింటిని అమలు చేసామని, నేడు నాలుగో హామీని అమలు చేసామని వివారించారు.జూలై 1వ తేదీన గృహావసర వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతిని ప్రారంభించామని పేర్కొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ దే అధికారం

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్**



హైదరాబాద్,విశాలభారతి: మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కుమారుడు.. వికాస్ రావు తన సతీమణి దీపతో కలిసి బీజేపీలో చేరారు. వారికి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నమ్మిన సిద్ధాంతం కోసం.. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కుటుంబం.. వికాస్ రావుదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా పార్టీకి వారు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీజేపీ రెండు సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కమలం పార్టీ అధికారంలోకి వస్తుందని బండి సంజయ్ అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేయడానికి బీజేపీలో చేరిన డాక్టర్ వికాస్ దంపతులను.. స్వాగతిస్తున్నట్లు ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. రూ.కోట్ల ఆదాయాన్ని వదులుకొని.. సమాజం కోసం అట్టడుగు వర్గాల కోసం వచ్చిన వారికి అభినందనలు తెలిపారు. నరేంద్ర మోదీ స్ఫూర్తితో యువత ముందుకు రావాలని.. కలుషితమైన రాజకియాలను ప్రక్షాళన చేయాలని ఆయన సూచించారు.

# భయంతోనే కేసీఆర్ రెండు చోట్ల పోటీ

- ఈ నిర్ణయంతో బీఆర్ఎస్ ఓటమిని అంగీకరించినట్లే
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్,విశాలభారతి:** ఓడిపోతామనే నమ్మకం ఉంది కాబట్టే.. కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేయడానికి సిద్ధమయ్యారని, ఈ నిర్ణయంతో బీఆర్ఎస్ ఓటమిని అంగీకరించినట్లేనని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ని ఉమ్మడి జిల్లా నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని, కుటుంబ పాలన చేస్తూ.. తెలంగాణను అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కు సీట్లు తక్కువగా వచ్చినా.. కాంగ్రెస్తో పొత్తు పెట్టుకొని గద్దె ఎక్కేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనని.. ఎవరికి ఓటు వేసినా కేసీఆర్కు వేసినట్లేనని చెప్పారు. కేసీఆర్ సర్కార్ ఓట్ల సమయంలో పథకాల ఆశ చూపిస్తూ.. ప్రజలను తమ వైపు తిప్పుకుని గెలవాలన్ ఆశతో ఉన్నారని విమర్శించారు. దీనిని ప్రజలు గమనించి బీజేపీ పార్టీని గెలిపించాలని కోరారు. బీజేపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని వివరించారు.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా

- నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉండండి
- అనుచరులతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**హైదరాబాద్,విశాలభారతి:** గత వారం బీఆర్ఎస్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆ జాబితాలో ఖమ్మం జిల్లా సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేరు లేకపోవడంతో ఆ రోజు నుంచి ఆయన అసమ్మతి గళం వినిపిస్తూనే ఉన్నారు. తుమ్మలను శాంతింపజేయడానికి ఎంపీ నామా నాగేశ్వర్‌రావును పంపించారు. అయినా ఆయన అలక విడవలేదు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన భారీ ర్యాలీలోనూ బీఆర్ఎస్ జెండాలు ఎక్కడా కనిపించలేదు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానంటూ..కార్యకర్తల్లో జోష్‌నింపారు. ఈ క్రమంలో నేడు ఖమ్మం జిల్లా గండుగులపల్లిలో తుమ్మల నాగేశ్వర్‌రావును కూసుమంచి మండలం నేతలు కలిశారు. ఈ క్రమంలో వారితో సుదీర్ఘంగా మాజీ మంత్రి తుమ్మల చర్చించారు. నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉండాలని అనుచరులకు ఆయన సూచించారు. మీ కోసం వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానంటూ.. స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ ఎంపీటీసీ, సర్పంచ్‌లు తుమ్మల నాగేశ్వర్‌రావును ఆయన నివాసంలో కలిశారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

బీఆర్ఎస్ టికెట్ లభించకపోవడంతో తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర అసహనానికి గురైయ్యారు. అందుకు తాను ఎవరినీ నిందించ తలచుకోలేదని తెలిపారు. తన రాజకీయ జీవితం ప్రజల చేతుల్లోని ఉందని వివరించారు. తన జిల్లా అభివృద్ధి కోసం జీవితాన్నే అంకితం చేశానన్నారు. నియోజకవర్గంలో ఎందరో నాయకుల వల్ల కానివి.. తాను చేసి చూపించినట్లు తుమ్మల నాగేశ్వర్‌రావు వివరించారు. ఈ ఎన్నికల్లో తనను తప్పించడానికి ఎందరో.. ఎన్నో ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నిన తనను ఖమ్మం ప్రజలతో ఉన్న అనుబంధం నుంచి విడదీయలేరని స్పష్టం చేశారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- టి టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**హైదరాబాద్,విశాలభారతి:** సోదరభావానికి నిలువెత్తు నిదర్శనమే రాఖీ పౌర్ణమి అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గొప్ప ఆచారమే రాఖీ పౌర్ణమి అని పేర్కొన్నారు. ప్రజల మధ్య సోదరభావం మరింతగా ఫరిడవిల్లాలని ఆకాంక్షించారు.సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో వచ్చే పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని తెలిపారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రజల్లో..దేశ ప్రజల్లో సహోదర భావం మరింతగా ఆత్మీయతను చాటాలని కాసాని ఆకాంక్షించారు.రక్షాబంధన్ వేడుకల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

- వ్యతిరేకతే కాంగ్రెస్ ను గెలిపిస్తుంది
- టికెట్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానాన్ని కోరుతున్నాం
- 50 వేల మెజార్టీ తగ్గితే రాజకీయాల నుంచి తప్పకుంటా
- పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఉప్పెనలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ కి కలిసి వస్తుందని అన్నారు. తాను హుజూర్ నగర్ నుంచి పోటీ చేస్తున్నాని, కోదాడ నుంచి తన భార్య ఉత్తమ్ పద్మావతి రెడ్డి పోటీ చేస్తారని స్పష్టం చేశారు. టికెట్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలనీ అధిష్ఠానాన్ని కోరుతున్నానని, ఏఐసీసీ రూల్స్ మేరకు ఉదయ్ పూర్ డిక్లరేషన్ మేరకే టికెట్ల కేటాయింపు ఉంటుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బుధవారం (ఆగస్టు 30) ఉత్తమ్ కుమార్ రెడ్డి గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హుజూర్ నగర్, కోదాడలో 50 వేల మెజారిటీకి ఏమాత్రం తగ్గినా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఉత్తమ్ తేల్చి చెప్పారు. పార్టీ పోటీ చేయొద్దంటే చేయనని అన్నారు.

కర్ణాటకలో తాము ఇచ్చిన ఐదు హామీల్లో నాలుగు హామీలను కర్ణాటక ప్రభుత్వం అమలు పర్చిందని గుర్తు చేశారు. అక్కడ వచ్చే నెల నుండి యువనిధి స్కీమ్ అమలు చేస్తారని చెప్పారు. అటు హిమాచల్ ప్రదేశ్ లో కూడా తాము గెలిచిన వెంటనే ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేశామని వివరించారు. తెలంగాణలో కూడా ఉద్యోగుల డిమాండ్ మేరకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఒక వ్యక్తికి ఒక కిలో బియ్యం మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుంటే మిగతా 5 కిలోలు కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా వస్తున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటి కోసం 3 లక్షలు అన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆఖరికి కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేయలేదని అన్నారు. ముస్లింలకి 12 శాతం రిజర్వేషన్ల అంశం ఏం చేశారని ప్రశ్నించారు. దళిత గిరిజనలకు 3 ఎకరాలు ఇస్తామన్న హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. పంటల కోసం ఉచిత ఎరువులు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని.. తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి కేటాయించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను ఏనాడూ తప్పలేదని.. దానికి కర్ణాటక ప్రభుత్వమే సాక్ష్యమని అన్నారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ చెప్పిన మాట నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తామనే నమ్మక ఉందని ఉత్తమ్ విశ్వాసం వ్యక్తం చేశారు. అహంకారం అనేది బీఆర్ఎస్‌కు పెద్ద శత్రువు అని అదే వారిని గద్దె దించబోతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.



# రాజారెడ్డి రాజ్యాంగాన్ని లెక్కచేయం

- సీఎం జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫైర్

**విశాలభారతి, ఏపీ బ్యూరో:** టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జంగారెడ్డిగూడెంలో కొనసాగుతోంది. జంగారెడ్డిగూడెం ఏర్పాటు చేసిన టీడీపీ సభలో లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. నా పాదయాత్రను ఆపడానికి పోలీసులను పంపించారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని లెక్కచేయం. జంగారెడ్డిగూడెంలో వైసీపీ ఫ్లెక్సీలకు పోలీసులను కాపలా పెట్టారు. సహకరిస్తే సహకరిస్తాం.. లేకపోతే దండయాత్ర. మూడు రాజధానులు కడతామన్నారు..ఒక్క ఇటుక వేయలేదు. విశాఖలో బస్ షెల్టర్ కూలిపోయింది. విశాఖకు జగన్ వెళతాననుకున్నప్పుడల్లా ఏదో ప్రమాదం జరుగుతోంది. కలియుగ వేంకటేశ్వరుడిని సామాన్య ప్రజలకు దూరం చేశారు. తిరుమలను రాజకీయ వేదికగా మార్చేశారు. తిరుమల కొండను బోడిగుండు అన్న వ్యక్తికి చైర్మన్ పదవి కట్టబెట్టారు. మద్యం రూపంలో అయిదేళ్లలో ఒక్కొక్కరి నుంచి రూ.45 వేలు జే ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. సైకో జగన్ బల్ల కింద ఒక బటన్, బల్ల పైన మరో బటన్ నొక్కుతూ మోసం చేస్తున్నారు. వేంకటేశ్వర స్వామితో ఎవరు పెట్టుకున్నా.. వారు మాడిమసైపోతారు. జగన్ ను ఆయన తల్లిదండ్రులు, సొంత చెల్లి, మరో చెల్లి సునీత నమ్ముతారా. ప్రజలందరూ నిన్ను నమ్మకపోవడం వలనే ప్రజలు రోడ్డెక్కుతున్నారుని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జే ట్యాక్స్ రూపంలో జగన్ ప్రజల రక్తం తాగుతున్నారు**

జంగారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు. ''ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీకి కంచుకోట. గోదావరి జిల్లాల్లో మమకారం.. వెటకారం రెండూ అద్భుతమే. జగన్ పాదయాత్రను ఎప్పుడూ అడ్డుకోలేదు. పైగా భద్రత కల్పించాం. నేను పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా అడ్డుకుంటున్నారు.




# ప్రైవేట్ విద్యాసంస్థలకు వంత పాడుతున్న ఆఫీసర్లను సస్పెండ్ చేయాలి

**పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**మహబూబాబాద్ , విశాల భారతి :** ప్రభుత్వ గుర్తింపు లేకుండా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో శ్రీ చైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, పిడిఎస్యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న, యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆందోళన నిర్వహించిన పిడిఎస్యు విద్యార్థి నాయకుల పై యాజమాన్యం, పోలీసులు కుమ్మక్కై నలుగురి పై మోపిన తప్పుడు కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కరీంనగర్ జిల్లా డీఈవో, హుజూరబాద్ ఎంఈఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలనీ, శ్రీచైతన్య విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పిడిఎస్యు విద్యార్థి నాయకులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలనీ అన్నారు. రాష్ట్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలనీ ,శ్రీచైతన్య విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.



# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ లీడర్లు

**భువనగిరి టౌన్, విశాల భారతి :** సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధి పనులను, వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను , భువనగిరి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు పైళ్ల శేఖర్ రెడ్డి చేసే అభివృద్ధిని చూసి ఆకర్షితుడై బుధవారం 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మి సతీష్ గారు మరియు వారి అనుచరులతో అభిమానులతో మరియు 13వ వార్డు నుంచి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నీలం రమేష్ వారి యొక్క అనుచరులతో భువనగిరి లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 12, 13 నుంచి 100 మంది చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు అందరూ పాల్గొన్నారు.



# లింగమ్మకి ఘన నివాళి

**చిట్యాల, విశాల భారతి :** వెలిమినేడు గ్రామానికి చెందిన ఉమ్మెంతల లింగమ్మ గత కొద్ది రోజుల కింద చనిపోయింది. బుదవారం రోజు లింగమ్మ దశదిన కార్యక్రమంలో నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటం సత్తయ్య, గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, డైరెక్టర్ ఏనుగు రఘుమా రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్,వార్డు సభ్యులు అంతటి రాజు, పాలసంగం డైరెక్టర్ లు మారగొనియాదయ్య, కర్దురి మల్లారెడ్డి,కంచుకొమ్ములశ్రీను తదితరులు పాల్గొన్నారు.

“ ఎక్కడైనా సమస్యతో పాటే పరిష్కారం కూడా మన వెన్నంటే ఉంటుంది. ఈ విషయాన్ని తెలుసుకొని సమస్యలను పరిష్కరించుకుంటూ ముందడుగు వేసే వారే ఎప్పుడూ విజేతలుగా నిలుస్తారు. పాలకుర్తి నేలతో మాకు పేగు బంధం ఉంది ఈ నియోజకవర్గ ప్రజలకు గత 30 ఏండ్లుగా ఎన్నో సేవలు చేస్తున్నాం. అమెరికాలో వేల కోట్ల ఆస్తులను వదిలి మేము ఇక్కడికి వచ్చింది ప్రజలకు సేవ చేసేందుకే. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించినా.. ఆదరించకపోయినా మా సేవలు కొనసాగుతాయి. భవిష్యత్‌లో నేను ఇక్కడి నుంచే ప్రజలకు సేవ చేస్తాను. కాంగ్రెస్ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటాను. ప్రజలకు భరోసాగా ఉంటా.. ప్రజల గొంతుకనై నిలుస్తా. నా శక్తి ఏమిటో నాకు తెలుసు. అందుకే ఏ పనిని ఎంచుకున్నా అందులో సంపూర్ణ విజయాన్ని సాధించే దాకా వదలను” అని అంటున్నారు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి **హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ దాదాపుగా ఖాయమైన నేపథ్యంలో ‘విశాల భారతి’ ఆమెను పలుకరించింది.. ఆమె మాటల్లోనే..



# నేనే లోకల్

## ఎర్రబెల్లి నాన్ లోకల్

ఇక మీ ఆగడాలు సాగవ్...

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా..

తప్పుడు ఆరోపణలతో ప్రజల మనసు మార్చలేరు

బెదిరింపు రాజకీయాలకు భయపడం

ప్రజలకు సేవ చేసేందుకే వచ్చాం

30 ఏళ్లుగా సేవలు చేస్తున్నాం.. ఇకమీదట చేస్తాం

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

కేసులు పెట్టినా.. బెదిరించిన వెనక్కి తగ్గేదేలే

వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లికి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం

నిరుద్యోగ యువతకు కేరాఫ్ అడ్రస్ గా పాలకుర్తి

గత 10 ఏళ్లుగా మా సేవలకు ఎర్రబెల్లి అడ్డుపడుతున్నడు

వేల కోట్లు వదిలి.. ప్రజలకు సేవ చేసేందుకే అమెరికా వదిలి వచ్చా

ప్రజల్లో తమకున్న క్లీన్ ఇమేజ్ ని తగ్గించేందుకు ఎర్రబెల్లి 'స్థానికత' ఆరోపణలు



### అమెరికాలో నిలదొక్కుకోవడానికి చాలా కష్టపడ్డాం

నాన్న మరణం తర్వాత 11 ఏళ్ల వయసులో (1977 )అమ్మతో కలిసి అమెరికాలో ఉన్న చట్టాల దగ్గరకు వెళ్ళాము. పదహారేళ్ల వయసులో టెన్త్ గ్రేడ్ లో ఉండగా డాక్టర్ సాబ్(డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి) తో వివాహం(1982) జరిగింది. నాన్న వాళ్ళది మధిర. రాజకీయ నేపథ్యం ఉంది. భర్త డాక్టర్ రాజేందర్ రెడ్డి వాళ్ళది వ్యవసాయ నేపథ్య కుటుంబం. ఆయన వైద్య విద్య చదివేందుకు చాలా ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నారు. మా వివాహం తర్వాత అమెరికాలో నిలదొక్కుకోవడానికి చాలా కష్టపడ్డాం. ఆర్థికంగా కొంత కుదురుకున్నాక తమలాగా ఎవరు ఇబ్బందులు పడద్దని అవసరమైన వాళ్లకు సాయం చేయాలని నిర్ణయించుకున్నం.

### 30 ఎండ్లుగా పుట్టిన గడ్డకు సేవలు

పేదల కష్టం గురించి మాకు తెలుసు. సొసైటీకి ఏదైనా మేలు చేస్తే చాలా మందికి అది ఉపయోగ పడుతుంది. అందుకే గత 30 సంవత్సరాలుగా పుట్టిన గడ్డకు తమ చేతనైన సాయం చేస్తున్నం. పేదలకు అండగా నిలుస్తున్నాం. చర్లపాలెం, తొర్రూరు, మధిర చాలా ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నం. 2000సంవత్సరంలో లైబ్రరీలు కట్టించాం. అవి బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. తొర్రూర్ లో 37 బెడ్స్ ఆసుపత్రిని నిర్మించి ప్రభుత్వానికి డొనేట్ చేశాం. చర్లపల్లిలో డబల్ బెడ్ రూమ్ నిర్మాణానికి ల్యాండ్ కొనిచ్చాం. అలాగే పంచాయతీ ఆఫీస్ విస్తరణకు కావలసిన ల్యాండ్ కొనిచ్చాము. 70 ఎకరాలను కొని అందులో నిరుద్యోగ యువతకు, మహిళలకు.. అనాధ ఆడపిల్లలకు ప్రత్యేకంగా ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రణాళిక రూపొందించుము. త్వరలో వాటి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణను ఇప్పిస్తున్నాం. దీనికి అవసరమైన స్టడీ మెటీరియల్ ని ఉచితంగా అందజేస్తున్నాం.

### భయపెట్టే రాజకీయానికి చరమగీతం పాడుతాం

ఆస్తులు సంపాదించుకోవడం కోసం మేము రాజకీయాల్లోకి రాలేదు. మిగిలిన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసేందుకు.. వారికి సాయంగా నిలిచేందుకు మేము రాజకీయాల్లోకి వచ్చాము. స్థానికంగా మాకు ఆస్తులు లేవు. అయినా మాకు ఆస్తులు కాదు ఆత్మసంతృప్తి ముఖ్యం. అమెరికాలో ఉన్న వేల కోట్ల ఆస్తులను.. లగ్జరీ లైఫ్ వదిలి పుట్టిన దేశానికి సేవ చేయాలని వచ్చాం. ప్రస్తుతం భయపెట్టే రాజకీయాలు పాలకుర్తిలో నడుస్తున్నాయి. దానిని అడ్డుకునేందుకే మేము రాజకీయాల్లోకి వచ్చాం. 30 సంవత్సరాలుగా సర్వీస్ చేస్తున్నాం. పేదల కష్టాలపై మాకు అవగాహన ఉంది. ప్రజలకు ఏం కావాలో మాకు తెలుసు. పదిహేను సంవత్సరాలుగా పాలకుర్తిలో అరాచక రాజకీయాలు నడుస్తున్నాయి. భయపెట్టడం, మభ్య పెట్టడం, రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. ఎర్రబెల్లి తీరుతో నియోజకవర్గ ప్రజలు విసిగెత్తిపోయారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజల ప్రేమ, ఆప్యాయత తో వచ్చే ఎన్నికల్లో మేము తప్పక విజయం సాధిస్తాం. బెల్లి అవినీతి భయపెట్టే రాజకీయానికి చమరగీతం పాడుతాం.

### 'WETA' స్ఫూర్తితో పాలకుర్తి మహిళలకు సేవలు

అమెరికాలో ఉండగా 2019 సంవత్సరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెట (WETA) ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ అనే సంస్థను స్థాపించి అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నం. అమెరికా వచ్చిన వాళ్ళకి హక్కులు,విలువలని పెంచేందుకు మోటివేషన్ క్లాసెస్, స్కిల్ డెవలప్మెంట్ క్లాసెస్ నిర్వహిస్తున్నాము. దౌత్యపరమైన సేవలను అందజేస్తున్న. చాలామందికి కౌన్సిలింగ్ ఇప్పించగలిగం.కొత్తగా పెళ్లై అమెరికా వచ్చి విడిపోయేందుకు సిద్ధమైన వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాము. అలాగే వారికున్న రైట్స్ పై అవగాహన కల్పిస్తున్నాము. బిజినెస్ గైడెన్స్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ గురించి నిపుణుల చేత తరగతులు నిర్వహిస్తుస్తున్నం.పాలకుర్తి నియోజకవర్గంలోని మహిళల ఉపాధికి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నాం. అదే సమయంలో నిరుద్యోగులకు అవసరమైన ఉద్యోగ నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నాం. ఇందుకు అవసరమైన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.



### ప్రజల ప్రేమనే మాకు రక్ష

గత 30 సంవత్సరాలుగా ఎర్రబెల్లి తెలుసు. ఎర్రబెల్లి మొదట్లో మాకు బాగా సహాయంగా ఉన్నాడు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టడం, అక్రమ కేసులు పెట్టడం, వారి అనుచరులను జైల్లో పెట్టడం, వేధించడం, అరెస్టులు చేయించడం అన్నీ ఎర్రబెల్లికి వెన్నతో పెట్టిన విద్య. మాకు ప్రజల ప్రేమ, ఆప్యాయత ఉంది. ప్రతి మండలంలోని ప్రజలు మా సేవలు కావాలని మరింత విస్తృతం పరచాలని కోరుకుంటున్నారు. ప్రేమతో మేము ప్రజలకు సేవలు చేస్తాం. ప్రజల ప్రేమ మాకు అండ. ప్రజలు చాలా చైతన్యవంతులయ్యారు. ఈ బెదిరింపు, రౌడీ రాజకీయాలను సహించే స్థితిలో లేరు. రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

### ఆయనే మాకు స్ఫూర్తి

గత 30 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేసేందుకు మా భర్త డాక్టర్ రాజేందర్ రెడ్డి మాకు స్ఫూర్తి. చదువుకునే రోజుల్లో ఆయన ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డారు. అనంతరం కాస్త ఆర్థికంగా పరిపుష్టి సాధించాక.. పేదల కోసం సేవా కార్యక్రమాలను చేపట్టాలని అనుకున్నాము. చర్లపల్లిలో లైబ్రరీకి, పంచాయతీ ఆఫీస్ కి అవసరమైన లాండ్ కొని ప్రభుత్వానికి ఇచ్చాము. సొసైటీకి మేలు చేస్తే అది పదిమందికి ఉపయోగపడుతుందని మా ఆలోచన.

### హ్యాపీ రెడ్డి వైఫ్ గానే చాలామంది గుర్తిస్తారు

మా భర్త పేరు హనుమాన్ల రాజేందర్రెడ్డి అందరూ హ్యాపీ రెడ్డి అని పిలుస్తుంటారు. ఎందుకంటే తన చుట్టూ ఉన్న వాళ్ళందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరిక. హ్యాపీ రెడ్డి వైఫ్ గానే చాలామంది నన్ను గుర్తిస్తారు. ఆయన వైద్య సేవల కోసం వచ్చే పేషెంట్లు కూడా సంతోషంగా తిరిగి వెళ్లాలని ఆయన అనుకుంటారు. ఆయన ఎక్కడున్నా సంతోషంగా నవ్వుతూ ఉంటాడు. ఎంత పెద్ద సమస్య అయినా చిరునవ్వుతో స్వీకరించి వాటి పరిష్కారాన్ని చూపుతారు. ఏ సమస్య అయినా మన ప్రాణం కన్నా ఎక్కువ కాదు అన్న విషయాన్ని ఆయన ఎప్పుడూ చెబుతుంటారు. ఆయన మాట స్ఫూర్తితో.. ఆయన మార్గదర్శకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవా కార్యక్రమాలను విస్తృతం చెయ్యాలని నిర్ణయించుకున్నాను.

### 70 ఎకరాల్లో సేవా కేంద్రం.. త్వరలో ప్రారంభం

70 ఎకరాల్లో అనాధాశ్రమం నిర్మిస్తున్న. అందుకోసం గత మూడు సంవత్సరాలుగా చాలా అడ్డంకులను ఎదుర్కొన్నాము. మమ్మల్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన వాళ్లలో ఎర్రబెల్లి వాళ్ళ అనుచరులు ఉన్నారు. తమ సేవా కార్యక్రమాలను అడ్డుకోవడానికి బెదిరింపులకు దిగారు. ఇబ్బందులకు పెట్టేందుకు ప్రయత్నించారు. అన్నింటిని అధిగమించి చివరకు 70 ఎకరాలు సేకరించి పనులు ప్రారంభించాము. అందులో 35 ఎకరాలు అనాధాశ్రమానికి కేటాయించాము. మరో 35 ఎకరాలు నిరుద్యోగ యువత ఉపాధికి అవసరమైన నైపుణ్యా శిక్షణ కేంద్రానికి కేటాయించాము. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత, అనాధలు, ఆదరణ కోల్పోయిన మహిళలు, వృద్ధులు అందరిని ఒకే రూపు కిందకు ఇవ్వడమే మా లక్ష్యం. అలాగే పెళ్ళి కావడంతో చదువు మధ్యలో ఆపేసిన వారికి ఉపాధి కల్పించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందజేసేందుకు ఓ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నాము.

### ఎర్రబెల్లి హయాంలో అభివృద్ధికి దూరమైన పాలకుర్తి

2000 సంవత్సరంలో 37 బెడ్లు ఆస్పత్రి 100 బెడ్స్ కు పెంచుతానని ఎర్రబెల్లి చెప్పారు. ఇన్నేళ్లయినా దాన్ని పనులు ప్రారంభం కాలేదు. ఆ విషయాన్ని మూలన పెట్టేశారు. పెద్ద జబ్బులు వచ్చిన వారు వరంగల్ లేదా హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఎర్రబెల్లి హయాంలో పాలకుర్తి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఆయన అవినీతి, అసమర్ధ నాయకత్వం కారణంగా నియోజకవర్గాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎక్కడికెళ్లిన ప్రజలు తమ సమస్యలను చెప్పడం మమ్మల్ని చాలా బాధిస్తుంది.

### ఎర్రబెల్లి అసలు పోటీనే కాదు

2017లో చర్లపాలెంలో డబుల్ బెడ్ రూమ్ కోసం కొంత లాండ్ కొనిచ్చాము. ఇప్పటికే ఆ పనులు మొదలు కాలేదు. 2021లో లైబ్రరీకి ల్యాండ్ కొనిచ్చాము. అదీ కూడా పెండింగ్లో పడింది. అలాగే పంచాయతీ ఆఫీస్ కావాల్సిన ల్యాండ్ కొనిచ్చాము. ఇటీవల పంచాయతి ఆఫీస్ ప్రారంభించినా మమ్మల్ని మాటవరుసకు కూడా పిలవలేదు. ఇవన్నీ ఎర్రబెల్లి దుష్ట రాజకీయాలు. మాకు ఎక్కడ పేరు వస్తుందమో నని దూరంగా పెడుతున్నారు. ఏ సేవా కార్యక్రమాలు చేద్దామన్న అడ్డుపడుతున్నాడు. మా పనులు కాకుండా చేస్తున్నాడు. ఇక్కడ ప్రజలకు మేలు చేయడానికి వస్తే మమ్మల్ని అడ్డుకోవడమేందో మాకు అర్థం కాలేదు. రాజకీయాల్లోకి రావాలని అందుకే నిర్ణయించుకుని అడుగు వేసాము. రాజకీయ వేదిక ద్వారానే ఎర్రబెల్లికి తగిన గుణపాఠం చెప్పేందుకు నిర్ణయించుకున్నాము. అందుకే ఎన్ని ఇబ్బందులు పెట్టిన.. మాపై తప్పుడు కేసులు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నా.. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసేందుకు అడుగు ముందుకేసాము. అధికారం, డబ్బు, అవినీతి, తప్పుడు కేసులలో ప్రజలను భయపెట్టి రాజకీయాలు చేయడంలో ఎర్రబెల్లి ఆరితేరాడు. అలాంటి రాక్షస పాలన దూరం చేసేందుకు మేము రాజకీయాల్లోకి వచ్చాము. అసలు తాను ఎర్రబెల్లిని పోటీగా భావించడం లేదు. అమెరికాలో మేల్ డామినేషన్ ఎక్కువగా ఉండే రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనే నేను నిలదొక్కుకుని నిలబడ్డాను. పాలకుర్తిలో రాజకీయాలు నాకు కొత్త కావచ్చు. కానీ 30 సంవత్సరాలుగా పాలకుర్తి ప్రజలకు సేవలు చేయడం నాకు కొత్త కాదు.

### పౌరసత్వం పెద్ద సమస్య కాదు

నేను ఇక్కడే పుట్టి పెరిగాను. అమెరికాలో పుట్టి పెరగలేదు. తన అమెరికా పౌరసత్వం తన సేవలకు అడ్డు కాదు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అడ్డుకాదు. అసలు అది పెద్ద సమస్య కాదు. ప్రజలను మభ్య పెట్టెందుకు రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారు. పాలకుర్తి ప్రజలకు తనపై నమ్మకం ఉంది. వాళ్ళు మమ్మల్ని ఆదరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించడం పక్కా.

### ఇక్కడే ఉంటా.. ప్రజల గొంతుకనై నిలుస్తా

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు గత 30 సంవత్సరాలుగా సేవలు చేస్తున్నాము.ఈ నేలతో మాకు అనుబంధం ఉంది. తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి. అన్ని వేల కోట్ల ఆస్తులను వదిలి మేము ఇక్కడికి వచ్చింది ప్రజలకు సేవ చేసేందుకే. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించినా ఆదరించకపోయినా మా సేవలు కొనసాగుతాయి. భవిష్యత్తులో నేను ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేస్తాను. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తాను. ప్రజలకు భరోసాగా ఉంటా.. ప్రజల గొంతుకనై నిలుస్తా.







### టికెట్ మాదే.. గెలుపు మాదే

కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కొనుగోలు సర్వే ప్రకారం టికెట్ మాకే వస్తుంది. నియోజకవర్గంలో మాకు సానుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. గత 30 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో మేము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాం. ముఖ్యంగా యువతకు అవసరమైన స్కిల్ డెవలప్మెంట్ పై ఫోకస్ పెట్టాం. తమ సేవా కార్యక్రమాలపై ప్రజల్లో మంచి స్పందన ఉంది. ప్రజలు మమ్మల్ని కోరుకుంటున్నారు. ఎర్రబెల్లిపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఇంకెన్నాళ్లు ఈ బెదిరింపు రాజకీయాలు సాగుతాయంటూ ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మాకు ఓటేసి గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారు. మాకు కాన్ఫిడెంట్ ఉంది.. అధిష్టానం అండ ఉంది. టికెట్ మాదే.. గెలుపు మాదే. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.

### ఎర్రబెల్లి తీరుతోనే రాజకీయాల్లోకి

ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు ఎందరో మాకు తెలుసు. అమెరికాకి వచ్చినప్పుడు మా సాయం కోరారు. అది సహజం. ఎందరికో మేము ఎన్నికల కోసం ఫండింగ్ చేసాము. అది మామూలు విషయం.




30 సంవత్సరాల క్రితం తొర్రూరులో ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రి

ఎర్రబెల్లికి గతంలో చాలా మద్దతుగా నిలిచాము. ప్రజలకు మేలు జరిగేందుకు ఎన్నోసార్లు అవసరమైన భూములు కొనిచ్చాము. ఎందుకో గత ఐదు సంవత్సరాలుగా ఆయన మా సేవ కార్యక్రమాలకు అడ్డుపడుతున్నాడు. బహుశా ఆ క్రెడిట్ అంతా మాకు వస్తుందేమోనని అనుకున్నాడేమో. గతంలో మేము స్పష్టంగా చెప్పాము రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని. ప్రజలకు సేవ చేయడం మా ఉద్దేశమని.ఆ క్రెడిట్ అంతా నీకే వస్తుందని. అయినా మమ్మల్ని చాలా ఇబ్బందులు పెట్టాడు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. ఒక రకంగా చెప్పాలంటే తాము రాజకీయాల్లోకి వచ్చేందుకు ఎర్రబెల్లి తీరే కారణం. తొర్రూరు, చర్లపల్లి పరిమితమైన అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు చేర్చేందుకు, తమ సేవలను విస్తృతం చేయడానికి రాజకీయ వేదిక కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీలో నిలిచా.



## రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను ఇవ్వాలి

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని ఐద్వా ఆధ్వర్యంలో రేషన్ షాపులో సబ్సిడీ ద్వారా 14 రకాల సరుకులను ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యురాలు చెన్నబోయిన నాగమణి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా సామాన్యుడు బతకలేని పరిస్థితులు దాపరించి ఉన్నందున సబ్సిడీ ద్వారా రేషన్ షాప్ లో 14 రకాల సరుకులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యురాలు ఇందిర వెంకటమ్మ, పూలమ్మ, లక్ష్మమ్మ, అంజమ్మ, మౌనిక, యాదమ్మ, రాజేశ్వరి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ బంధానికి ఆధారం రాఖీ..


- తోబుట్టువులకు తియ్యటి జ్ఞాపకం రక్షాబంధన్
- రాఖీల విక్రయాలతో కళకళలాడుతున్న దుకాణాలు



**ఆమనగల్లు, విశాల భారతి :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ రానేవచ్చింది. రంగురంగుల రాఖీలు విభిన్న ఆకారాల్లో ఆకట్టుకుంటున్నాయి. రూ.10 నుంచి 500 వరకు ఖరీదు చేసే రాఖీలు అందుబాటులో ఉన్నాయి. కార్టూన్స్ బొమ్మలతో తయారు చేసిన రాఖీలు చిన్నారులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. రాఖీలతో పాటు పండుగకు అవసరమయ్యే పూజా సామగ్రిని కూడా అందుబాటులో ఉంచారు. పాతరోజుల రాఖీల నుంచి కొత్తతరం రాఖీల వరకు అన్ని అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఒకప్పుడు రాఖీ పండుగ వచ్చిందంటే.. మహిళలు రాఖీ కొని పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ సోదరులకు పంపించేందుకు సెంటర్లకు వెళ్లడం, కవర్లు కొనడం వంటివి చేసేవారు. కానీ ఇప్పుడు జిల్లా, రాష్ట్రం, దేశం, విదేశాల్లో ఎక్కడికైనా రాఖీ పంపించే సౌకర్యాన్ని పలు వైబ్‌సైట్లు అందుబాటులోకి తెచ్చాయి. ఆన్‌లైన్‌లో కూడా వేల సంఖ్యలో రకరకాల రాఖీలు అందుబాటులో ఉన్నాయి.

### రాఖీల కొనుగోళ్ల సందడి

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని నల్లగొండలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాఖీల కొనుగోలు కేంద్రాలు కళకళలాడుతున్నాయి. కాలానికి అనుగుణంగా వివిధ రకాల రాఖీలు అందుబాటులోకి ఉంచడంతో వాటిని మహిళలు ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. రాఖీ పౌర్ణమి రోజు సోదరుడికి రాఖీ కట్టి ఆశీర్వదిస్తారు. తమ ప్రేమానురాగాలు మర్చిపోలేనివి సోదరులు ఇచ్చిన కానుకలు వెలకట్టలేనివి.





## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**షాద్ నగర్, విశాల భారతి:** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. రైతుల దగ్గరకు వెళ్లి పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వర్షాలు లేని కారణంగా ఎంతో మంది రైతులు పంటలు ఎండిపోయి నష్టపోయారని వెంటనే ప్రభుత్వం ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ తరుపున కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేయడం జరిగింది. కనీసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మన రాష్ట్రంలో అమలు చేసిన దాని ద్వారా రైతుకు ఎకరానికి 15వేల నుంచి 20వేల వరకు సహాయం అంది రైతులకు ఉపశమనం దొరికేదని, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం ఫసల్ బీమా గురించి అసలు జనాలకు అవగాహన లేకుండా చేసిందన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**షాద్‌నగర్, విశాల భారతి:** పరమపవిత్ర, చారిత్రాత్మక కోటమైసమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వై .అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం కోట మైసమ్మ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన దేవాలయాన్ని దర్శించుకున్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శంకర్ రావు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మిథున్ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల దేవాలయాన్ని స్థానికులు పెద్ద ఎత్తున విరాళాలతో నిర్మించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరకుంట నవీన్ రెడ్డి, ఆలయ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఖాజాపాష (కేపీ), శుక్రవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నటరాజన్, బాబర్ ఖాన్, చెన్నయ్య, నందిగామ ఎంపీటీసీ కృష్ణ, బాలరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.



## మైసమ్మ సన్నిధిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :** మైసిగండి మైసమ్మ సన్నిధిలో ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డి బుధవారం మైసమ్మను దర్శించుకుని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు గోలి శ్రీనివాసరెడ్డిని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మైసమ్మ సన్నిధిలో కొద్దిసేపు గడిపారు. ఆలయ సిబ్బంది గోలి శ్రీనివాస్రెడ్డికి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, చంద్రశేఖర్ రెడ్డి, సతీష్, కిరణ్,శ్రీరామ్, నాగిళ్ల తిరుపతయ్య, సుమన్ నాయక్,శ్రీకాంత్, శేఖర్, మణికంఠ, మాదారం మహేష్ రాజు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ ఆమనగల్లు మండల అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్, అసెంబ్లీ కార్యదర్శి అలీమ్ ల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా తాలుకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ మాట్లాడుతూ మర్రి జనార్దన్ రెడ్డి తెల్కపల్లి మండలంలో పర్యటిస్తూ సహనాన్ని కోల్పోయి కాంగ్రెస్ కార్యకర్తలపై తీవ్ర పదజాలంతో మాట్లాడుతూ చేతులు తీసేస్తామనీ, తిరగనివ్వకుండా చేస్తామని, కాల్చివేస్తామని బెదిరించడం జరిగిందని, ఒక ప్రజాస్వామ్యం వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. వెంటనే ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జంగయ్య గౌడ్, జంగారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్ , సురేష్, పాతకోట రాజు, వస్పుల సురేష్, జంతుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్లో పోటీని తట్టుకొని నిలబడాలి

**శేరిలింగంపల్లి విశాల భారతి:** కస్టమర్ల అభిరుచి తగ్గట్టుగా వ్యాపారం నిర్వహిస్తే తప్పకుండా ఆదరిస్తారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన 3ఎం కార్ కేర్ ను బుధవారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కార్ కేర్ ను ఏర్పాటుచేసి స్థానికులకు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మార్కెట్ లో ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో, యువత స్వయం ఉపాధి పొందే మార్గాలను అన్వేషిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు శేఖర్, ప్రకాష్, రంగస్వామి, కృష్ణ, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడికి కన్నీటి వీడ్కోలు

**బాల్కొండ, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, భీమ్‌గల్ మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపిపి, సీనియర్ రాష్ట్ర నాయకులు కొండ ప్రకాష్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం భీమ్‌గల్ లో జరిగిన ఆయన అంత్యక్రియల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్ని స్వయంగా పాడే మోసారు. మంత్రి వేముల ప్రకాష్ గౌడ్ పార్థివ దేహంపై గులాబీ కండువా కప్పి పూలతో ఘనమైన నివాళి అర్పించారు. ప్రకాష్ గౌడ్ అంతిమ యాత్రలో ఆయన ఇంటి దగ్గర నుండి స్మశానవాటిక వరకు సుమారు 3కి.మీ మంత్రి కాలినడకన వచ్చి ఆయనపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. నిఖార్సైన ఉద్యమ కారున్ని కోల్పోవడం తనకు వ్యక్తిగతంగా ఎంతో బాధను కలిగిస్తోందని మంత్రి కన్నీటి పర్యంతమయ్యారు. దివంగత ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం చెప్పారు. ప్రకాష్ గౌడ్ అంతిమయాత్రకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు వై.చంద్ర శేఖర్ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని బాలికలు బాలురకు రాఖీ కట్టుతు నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మన మందరం ఈ దేశానికి, ధర్మానికి రక్ష అంటూ చెబుతూ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఏ.ఓ నర్సారెడ్డి, రవికుమార్, సాయి చరణ్, కార్తీక్, శ్రీనివాస్, రాజేందర్, చంద్రశేఖర్, నరేష్, గంగాధర్, హరికృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా తీజ్ వేడుకలు..

**ఆమనగల్లు, విశాల భారతి :** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను బుధవారం కడ్తాల మండలం మైసిగండిలో ఘనంగా జరుపుకున్నారు. తీజ్ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువులు భారీగా తరలి రావడంతో మైసిగండి జనసంద్రమైంది. ఉదయం నుంచి రాత్రి వరకు తీజ్ వేడుకలు కొనసాగాయి. ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, సర్పంచ్ తులసిరాం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ ఓబిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఎంపిపి కమ్లి మోత్య నాయక్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా సర్పంచ్ లు లక్ష్మి నర్సింహా రెడ్డి, తులసిరామ్ వేడుకలకు ముఖ్య అతిధులుగాహాజరయ్యారు. గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం ప్రజాప్రతినిధులకు మొలకలను అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. 9 రోజులు పాటు పూజలు చేసి వేయించిన మొలకల బుట్టలను ఆలయంలో ఉంచారు. అనంతరం పెళ్లి కానీ యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలను నెత్తిన పెట్టుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ర్యాలీలో బ్యాండు వాయిద్యాలు డీజేలను ఏర్పాటు చేశారు. అనంతరం మొలకల బుట్టలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.



## బతుకమ్మ ఆడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన

**ఆమనగల్లు, విశాల భారతి :** విద్యాశాఖలో పనిచేస్తున్న ఆమనగల్లు మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆమనగల్లులోని కస్తూర్బాగాంధీ పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని.. హెల్త్ ఇన్సూరెన్స్ రూ. 10లక్షల ఎక్స్ గ్రేషియా సౌకర్యం కల్పించాలని రంగారెడ్డి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కోశాధికారి సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. కస్తూర్బా గాంధీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ కలిసి బతుకమ్మ ఆటలు ఆడి పాడి నల్లని రిబ్బన్ లను ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ పద్మ జ్యోతి, సిఆర్పిలు షేక్ అహ్మద్, కిషన్, మల్లేష్, ఉద్యోగినీలు ధనలక్ష్మి, శోభ, పరమేశ్వరి, చంద్రకళ రాధా బుజ్జి దేవి మహేశ్వరి,చంద్రమణి లక్ష్మమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ఆచార సంస్కృతికి చిహ్నం తీజ్ పండగ

**ఆమనగల్లు, విశాల భారతి :** గిరిజనుల ఆచార సంస్కృతికి తీజ్ పండుగ సంప్రదాయాలు వస్త్ర ధారణ ఆటపాటలు ప్రతిదీ ప్రత్యేకమే. పట్టణ కాలనీ తండాలలో గిరిజన సంస్కృతిగా సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే తీజ్ ప్రతి ఏట ఆషాడ మాసంలో నిర్వహిస్తారు. గిరిజన తండా ఆడపడుచులు సాంప్రదాయ అలంకరణలు పర దేవత ఏర్పాటు చేసిన ఉయ్యాలపై యువకుల చిన్నారుల కేరింతలతో తండాలన్నీ సందడిగా మారుతాయి. వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని గిరిజన కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని గిరి పుత్రులు వారి విశ్వాసం గిరిజనులు సామూహిక వనభోజనాలకు వెళ్తారు.. తండాల్లో పెళ్లి కానీ ఆడపడుచులు నానబెట్టిన నవధాన్యాలు మొలకెత్తేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన బుట్టలలో ఆవు పేడ ఎరువులను వేస్తారు ఆ బుట్టలను పట్టణ కాలనీ. పందిరి సమీపంలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో ఊగుతూపాటలు పాడుకుంటూ ఆ ప్రాంతం వద్ద ఆ యువతులు నిద్రపోతారు ఇలా సంప్రదాయ పద్ధతిలో తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో ఉంటారు. తొమ్మిది రోజులపాటు పూజల అందుకున్న మొలకల బుట్టలను చివరి రోజు ఉదయం పందిరిపై ఉన్న బుట్టలను కిందికి దించి ప్రత్యేక పూజలు చేస్తారు . అనంతరం గిరిజన మహిళలంతా కలిసి బూటిలో పెంచిన మొలకలను తొలగించి ఋషుల తలపాకలో పెట్టడం విశ్లేషం మొక్కలను తొలగించిన బుట్టలను ఆటపాటలతో సమీపంలో వ్యవసాయ బావులు, చెరువులలో నిమగ్నం చేసి పెళ్లి కాని యువతులు కాళ్ళను సోదరులు కడిగి వెంట తెచ్చుకున్న ఆకుకూరలతో తిని ఇంటి దారికి వస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గం నేతలు హాజరై నృత్యాలు చేస్తూ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలు

- విద్యా వ్యాపారమయం అరికట్టని అధికారులు.
- తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్న యాజమాన్యం
- ఏజెన్సీ చట్టాలకు తూట్లు



**భద్రాచలం,విశాలభారతి:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ అమల్లో ఉన్న కూడా జోరుగా విద్య వ్యాపారం సాగుతుంది.పరిధికి మించి విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేయకూడదని నియమ నిబంధనలు ఉన్నా కూడా వాటిని తుంగలో తొక్కి యదేచ్చగా విద్యా వ్యాపారం కొనసాగుతు ఉందని భద్రాచలం ఏజెన్సీ ప్రజానీకం ఆవేదన వ్యక్తపరిచారు. సినిమా తరహాలో రంగుల ప్రపంచాన్ని చూపించి ఆకర్షిస్తున్నారని తీరా విద్యార్థుల్ని జాయిన్ చేసిన తర్వాత ఇరుకు గదులు కనిపిస్తున్నాయని గాలి వెళ్తురు లేని చిన్న చిన్న గదులల పాఠాలు చెప్పడం ఏంటని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. అనుభవంలేని అధ్యాపకులు బట్టి విద్యను పిల్లలకు బోధిస్తున్నారని వాపోతున్నారు. ఆట స్థలాలు లేకుండా విద్యా సంస్థలు నడుపుతున్నారని పిల్లలకు ఆటపాటలు లేకుండా ఉంటే కళ్ళకు బూతద్దాలు వస్తున్నాయని మానసిక ఉల్లాసం లేకుండా పోతుందని ఏజెన్సీ ప్రజానీకం ఆందోళన చెందారు. అంతేకాకుండా విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ఏ ఒక్క ప్రైవేట్ స్కూల్లో ఉచిత విద్యను ఇవ్వట్లేదని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. ఫీజులు మాత్రం జలగల్లా పీకుతున్నారని ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని తల్లిదండ్రులు అంటున్నారు ప్రతిరోజు ఏదో ఒక పేరు మీద పేరెంట్స్ వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యాసంస్థల్లో బుక్స్ అధిక రేట్లకు అమ్ముతున్నారని కొనకపోతే పైతరగతిలకు పంపమని అంటున్నారని విద్యాసంస్థల అరాచకాలకు అంతే లేకుండా పోతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు. కనీస సౌకర్యాలు లేకుండా విద్యాసంస్థలు నడిపిస్తున్నారని అధికారులు తక్షణమే ఏజెన్సీ చట్టాలు కనుగుణంగా విద్యాసంస్థలు నడిపేలాగా చర్యలు తీసుకోవాలని విద్యా వ్యాపారాన్ని చేసి పేరెంట్స్ వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ జలగల్లా పట్టుకు పీడుస్తు ఏజెన్సీ ప్రాంత ప్రజలను మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆర్థిక దోపిడీ చేస్తున్నారని విద్యా వ్యాపారం చేస్తూ ఘరానా మోసానికి పాల్పడుతున్నారని కేవలం ధనార్జనే ధ్యేయంగా ఏజెన్సీలో విద్యాసంస్థలు నడిపిస్తున్నారని చట్టాలకు విరుద్ధంగా నడిపిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణకు అధికారులు చొరవ చూపాలని ఏజెన్సీ ప్రజానీకం కోరుతున్నారు.



## భవన నిర్మాణ సంఘు తాపీ మేస్త్రీలు సంఘుల ఆధ్వర్యంలో సన్మానం

**బెల్లంపల్లి, విశాలభారతి:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను వేమనపల్లి మండల భవన నిర్మాణ సంఘు తాపీ మేస్త్రీలు సంఘుల నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. వేమనపల్లి మండల కేంద్రంలో కార్మికుల సంఘం భవనం కావాలి అని కోరగ వెంటనే స్పందించి భావన నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ, ముల్కలపేట మాజీ సర్పంచ్ బోర్కుటి సంతోష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గురుండ్ల బుచ్చిమేరా, బెల్లంపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్ మోతె రవీందర్, సంఘం యూనియన్ నాయకులు బొద్దున మహేష్, వెంగళి గణేష్, కుమ్మరి విజయ్, గాండ్ల రమేష్, రమేష్, పాల్గొన్నారు.



## పద్మశాలి కులస్తులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలి

**ముషీరాబాద్ పద్మశాలి సంఘం**

**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి పద్మశాలి కులస్తులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ముషీరాబాద్ పద్మశాలి సంఘం కోరింది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ముషీరాబాద్ పద్మశాలి సంఘం ప్రతినిధులు సురేష్,సంజీవ,గణేష్, ఊర్మిళ,శ్రీనివాస్,చంద్రమౌళి, కత్తుల సుదర్శన్, బుజ్జి వెంకటేష్, నారాయణ, దశరథ్, సాయి, తిరుపతి తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వరరావుకు ముషీరాబాద్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 50 వేల పైచిలుకు పద్మశాలిలు ఉన్నారని, మేము మద్దతు తెలిపిన వారు ఇక్కడ గెలుస్తున్నారని గతంలో కూడా మణెమ్మ ను గెలిపించడం జరిగిందని తెలిపారు. పద్మశాలిలు అత్యధికంగా ఉన్న చోటనే అభ్యర్థులకు టికెట్ ఇవ్వాలని, అప్పుడు మా బలంతో గెలిపించుకుంటామన్నారు.



## వల్మీడి సీతారాముల రథాన్ని ప్రారంభించిన నాగజ్యోతి

**తొర్రూర్, విశాల భారతి :** పాలకుర్తి మండలం వల్మీడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి వారి ఆలయ అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో 11వ వార్డు కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి నాగరాజు ఆధ్వర్యంలో కుటుంబం సమేతంగా ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి కర్ర పత్రాలను పంచుతూ ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీ ఎర్రబెల్లి ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య సద్గుణమ్మ, వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి మండల సోమన్న, బి ఆర్ స్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మడిపెద్ది సమ్మక్క, ఆర్ పి మహిళలు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## ఆర్మూర్ డివిజన్ స్థాయి ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశం

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు నూతనంగా ప్రవేశ పెట్టబడిన యు విన్ అనే యాప్ పైన శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ , ఆర్మూర్ డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల నమోదు, పిల్లలకు ఇచ్చే టీకాలు అన్నీ కూడా 100% యు విన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ కృష్ణమూర్తి, ఎస్ యు ఓ సాయన్న, తరుణ్, సంపత్ ఆర్మూర్ డివిజన్ స్థాయి ఆరోగ్య సమన్వయకర్తలు ఎం ఎల్ హెచ్ పిలు పాల్గొన్నారు



## రైతు క్షేమమే ప్రభుత్వధ్యేయం

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు కన్నెపల్లిజడ్పిటిసి కౌటారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మెట్టుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కర్పతా లక్ష్మి భీమయ్య వార్డు సభ్యురాలు సరిత వెంకటేష్ నేతృత్వంలో పాల్వాయి పురుషోత్తం రావు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ పూడిక తీసివేతకు చర్యలు చేపట్టారు. మెట్టుపల్లి గ్రామ రైతులు సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి సమస్యను విన్నవించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సొంత ఖర్చులతో 12 టైర్ల పెద్ద వాహనంలో చైన్ పోక్లేనర్ ను మెట్టుపల్లి కితెప్పించి కాలువ పూడికను తీయడం జరిగింది. ఎమ్మెల్యే హృదయానికి మెట్టుపల్లి, నాయకంపేట్ గ్రామాల రైతులు చాలా సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జింకమోర్ల వనిత, జయరాం. రంగయ్య, లెక్కల భీమ్ రావు, గ్రామ రైతులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



## మర్రి జనార్ధన్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి

**నందిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**ఆర్మూర్, విశాల భారతి:** మర్రి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నందిపేట్ మండల కేంద్రంలో నందిపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, కాల్చిపడేస్తా అని వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ సందర్భంగా నందిపేట్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధిగా ఉండి ప్రతిపక్ష పార్టీ నాయకులను కాల్చిపారేస్తా అని అనడం తీవ్రమైన చర్య గా పరిగణిస్తున్నామని, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి దిగజారి వీధి రౌడీల మాట్లాడడం బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని గ్రహించిన బిఆర్ఎస్ నాయకులు మానసిక ఒత్తిడికి లోనై కాంగ్రెస్ పార్టీ నాయకులపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇంకోసారి ఏ పార్టీ నాయకుడైన కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. మర్రి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్ నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పిరాజీ నాగరాజ్, నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎర్రం పవన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై యస్ గంగాధర్, దమ్మాయి శ్రీనివాస్,శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్‌కు ప్రింటర్ బహూకరణ

**రామన్నపేట, విశాల భారతి :** బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలో భాగంగా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కాఈశ్వరయ్య రూ.24,000 విలువగల ప్రింటర్ ను కక్కిరేణి గ్రామంలో గల ప్రైమరీ స్కూల్ కు బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు కూడా ఆధునిక పరిజ్ఞానం లో రానించాలని ఆకాంక్షతో గతంలో బెస్ట్ సేవా సొసైటీ వారిచే ప్రోజెక్టర్ , సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎ.కనకసేన మాట్లాడుతూ స్వస్థలం వదిలి హైదరాబాద్ లో స్థిరపడిన అన్ని వేళల కక్కిరేణి గ్రామంలో గల పాఠశాలకు పలురకాలుగా ఆదుకుంటున్న బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్యని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణ రెడ్డి మాట్లాడుతూ బుక్కా ఈశ్వరయ్య గ్రామంలో సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం, కరోనా సమయంలో కూడా చాలా సహాయం చేశారన్నారు. యాభై ఏండ్ల కింద ఊరు నుంచి వెళ్లి పోయినా జన్మనిచ్చిన గ్రామం పై మమకారంతో సేవలందించడం మా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మెంబర్ సైదులు , ఉపాధ్యాయుడు జి.గణేష్ , పి గోపాల్ రెడ్డి , వి.యోగి భాలి , భార్గవి , మల్లిక, ఈదులకంటి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో శాసన మండలి చైర్మన్ 'గుత్తా'

**నల్లగొండ, విశాల భారతి:** నల్లగొండ పట్టణంలో జరిగిన చిన్ని శ్రీ, భాను ప్రకాశ్ ల వివాహానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సీనియర్ జర్నలిస్టు కరుణాకర్, వలసాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బీడీ పీఎఫ్ కార్డులతో లక్ష మంది సిద్ధం

**కటాఫ్ డేట్ ఎత్తివేత తర్వాత కుప్పలుతెప్పలుగా బీడీ పీఎఫ్‌లు ఇష్యూ..**



**నిజామాబాద్, విశాల భారతి:** బీడీ కటాఫ్ డేట్ ఎత్తేసి ఏడాదవుతుంది. ప్రభుత్వం జీవో ఇచ్చింది వదిలేసింది. అప్పటి వరకు 2014 ఫిబ్రవరి 28 వరకు పీఎఫ్ కార్డులున్న వారికి మాత్రమే బీడీ పింఛన్ వచ్చింది. ఏడాది క్రితం గవర్నమెంట్ ఈ కటాఫ్ డేట్‌ను ఎత్తేసి కేవలం పీఎఫ్ కార్డుంటే చాలు పింఛన్ ఇచ్చేస్తామని జీవో తెచ్చింది. అప్పట్నుంచి కొత్త పీఎఫ్ కార్డులు మార్కెట్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పదివేలకు పైగా వసూళ్లు చేసి కొంత మంది టేకేదార్లు పీఎఫ్ కార్డులు ఇచ్చేశారు. పీజీలు, డిగ్రీలు చేసిన వారికి కూడా ఇప్పుడు బీడీ పీఎఫ్ కార్డులొచ్చేశాయి. దీంతో వీరంతా కలెక్టరేట్లకు క్యూ కట్టారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణిలో ఇవే దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా ఉత్తర తెలంగాణలో అత్యధికంగా బీడీలు చేసేవారు నిజామాబాద్ జిల్లాలోనే ఎక్కువగా ఉన్నారు. ఆ తర్వాత కోరుట్ల, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లా, కామారెడ్డిలలో ఉన్నారు. బీడీ పింఛన్ పేరుతో దోచుకునే వాళ్లు దోచేసుకున్నారు. కానీ ఇక్కడ దరఖాస్తులు మాత్రం అలాగే పేరుకుపోయాయి. వాటిని పట్టించుకునేవారు లేరు. ఈ లెక్క తేలాలంటే ఎంక్వైరీ చేయాలే.. అదిప్పుడు సాధ్యమా..? అందులో ఎన్నికలు ముంచుకొచ్చేశాయి. తాజాగా కమ్మర్‌పల్లి మండలంలో జరిగిన సభలో ఎమ్మెల్సీ కవిత బీడీ పింఛన్లు త్వరలో అందరికీ వస్తాయి.. బెంగ పడకండి అని హామీ ఇచ్చేసరికి.. బీడీ పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వీరిందరిలో కొత్త ఆశలు చిగురించాయి.

## చట్టవిరుద్ధంగాఅక్రమ అరెస్టులు

**బీఎస్పీ నాయకురాలు తాళ్ల మంగ**



**భద్రాచలం, విశాల భారతి:**
బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సూర్యాపేట నిరసన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీ శ్రేణులు బయలుదేరుతుండగా.. కేసీఆర్ గుండెల్లో భయం పట్టుకొని ఏ మండలంలోని ఉన్న నాయకులను ఆ మండలంలో ముందస్తు అరెస్టు చేయడం దారుణమని భద్రాచలం బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాళ్లమంగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ కొత్త కాలనీలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే భయం పట్టుకుందని ఓడిపోతానని ఆలోచనతో బిఎస్పి శ్రేణులను ముందస్తు అరెస్టులను చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్.ఎస్.పి ప్రభావం ఉన్నందున బిఎస్పి గెలుపు దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ఉమ్మడి జిల్లా డీసీ ఎంహెచ్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఆర్ఎస్పీ ని కలిసినందుకు ఆయన పైన బీఆర్ఎస్ మంత్రి జగదీశ్ రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నారని అక్రమ కేసులు నిరసనగా చలో సూర్యపేట నిరసన కార్యక్రమం ఆర్ఎస్పీ. చేపట్టారని దాన్ని భగ్నం చేసేందుకు కెసిఆర్ విశ్వ ప్రయత్నం చేశారని భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న కేసీఆర్ రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆమె అన్నారు బీసీలను విస్మరించిన కేసీఆర్ కు తగిన గుణపాఠం నేర్పుతారని ఆమె తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ బి ఎస్పీ పార్టీ అని ఆమె తెలిపారు ఈసారి ఎన్నికల్లో గెలుపు ఖాయమని ఆర్ఎస్పి ముఖ్యమంత్రి అవటం తద్యమని బిఎస్పీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ నాయకులు చింతల రాణి ఎడ్ల మల్లేశ్వరి మోతుకూరి జ్యోతి ఎడ్ల సిద్ధూ. స్వాతి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రజలను అసౌకర్యానికి గురిచేయొద్దు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఆరు బయట చెత్త, వ్యర్థాలను పడేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఇంటింటికీ వస్తున్న స్వచ్ఛ ఆటోలను ప్రజలంతా వినియోగించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే రూ.500 నుంచి రూ.10వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మాసాబ్‌చెరువు దగ్గర చెత్త, వ్యర్థాలను పడేస్తున్న ఇద్దరిని మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు. ఇద్దరికీ చెరో రూ.500 జరిమానా విధించారు. తిరిగి వారితోనే చెత్తను అక్కడ నుంచి ఎత్తివేయించారు. స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, జవాన్లు శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** కాంగ్రెస్ నాయకులు కనిపిస్తే కాల్చిపారేస్తానని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ భగ్గుమంది. మర్రి జనార్దన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సౌందర్య రాజన్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బెంబేలెత్తిపోయి అధికార పార్టీ శాసనసభ్యులు పదవిలో ఉన్నామని మరిచిపోయి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసిన ఆయనపై తక్షణమే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా మాట్లాడిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గేష్, శామ్యూల్ కార్తీక్, దొంతు శివ, దుర్గా దాస్, సూర్య అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ నాగేశ్వరరావు పై దాడి అమానుషం

**భద్రాచలం, విశాల భారతి:** మంగళవారం మధ్యాహ్నం భోజనానికి వెళ్తున్న గ్రామీణ వైద్యుడు నాగేశ్వరరావు పై కొందరు పథకం ప్రకారం దాడి చేసిన సంఘటన భద్రాచలంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గ్రామీణ వైద్యుడు నాగేశ్వరరావును ఆర్.ఎం.పి సోదరులు గద్దం సుధాకర్ రావు కాపుల జయరావు పూస సాయిబాబు కొప్పుల వెంకన్న వెంకట్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యం దినదిన గండం గా మారిందని చిన్న విషయాలను కూడా రాద్ధాంతం చేసి ఆర్ఎంపీల పై నెట్టివేయటం పరిపాటిగా మారిందని వారు ఆవేదన చెందారు గత సుమారు 60 సం" పైచిలుకు గ్రామాలలో ఆర్ఎంపీ వైద్యులు అనేక సేవలు అందించామని మా సేవను గుర్తించి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పారామెడి కోల్ ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేశారని 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉద్యోగాల కల్పన చేసేందుకు రూపకల్పన చేశారని దురదృష్టవశాత్తు ఆయన



మరణించడం వలన ఆర్ఎంపి శిక్షణ తరగతులు ఆగిపోయాయని ఆర్ఎంపి వృత్తిని నమ్ముకొని అనేక ఎండ్ల తరబడి కుటుంబాలను పోషించుకుంటున్న మాపైన చిన్న విషయాలను కూడా రాద్ధాంతం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైద్యం చేసేందుకు భయంతో ఆర్ఎంపీలు ఉంటున్నామని కొంతమంది కావాలని మా దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఇవ్వని పక్షంలో మా దగ్గరికి వస్తున్న పేషెంట్లను కొంతమంది కావాలని మా పైకి దాడులు చేసేందుకు ఉస్కొ గొల్పుతున్నారని వారికి వైద్యం చేసే అర్హత లేదు వారేం మాట్లాడరు డబ్బులు డిమాండ్ చేయండి అంటూ కొంతమంది మీడియా పేరు చెప్పుకొని అధికారులను ఇన్వాల్వ్ చేస్తూ మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. భోజనానికి పోతున్న ఆర్.ఎం.పి నాగేశ్వరరావును అడ్డగించి కొంతమంది మీడియా మిత్రులు పేషెంట్ తాలూకా వారితో దాడి చేపించారని గౌరవంగా బ్రతుకుతున్న మాపై కక్షపూరితంగా వ్యవహరించడం సరైన విధానం కాదని వారన్నారు. మేము కూడా ఈ సమాజంలో ఆర్థిక సామాజిక దోపిడీకి గురైన బహుజనులమని అంబేద్కర్ దయవల్ల ఇప్పుడిప్పుడే ఈ సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతుకుతున్న మాపై కొందరు అగ్రవర్ణ ఆధిపత్య కులాలు దాడి చేస్తూ కొంతమంది మీడియా పేరు చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని. అణగారిన కులాల నుండి వచ్చిన ఆర్ఎంపీ నాగేశ్వర రావు దళిత (మాల) సామాజిక వర్గానికి చెందిన ఆయనను దౌర్జన్యంగా కొట్టడం అమానుష్యమని వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు. అంతేకాకుండా 50, 60 సంవత్సరాల పైచిలుకు వైద్యాన్ని నమ్ముకొని కుటుంబాన్ని పోషించు కుంటున్న మమ్మల్ని ప్రభుత్వం పారామెడికోల్ గా గుర్తించి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో శ్రీను నాయక్ కోరారు. బుధవారం ఆమనగల్లు మండలంలోని శంకర్ కొండ తండా, చెంచు కాలనీలోచెంచులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లలిత, ఎంపీడీవో ఫారూక్ హుస్సేన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు పాల్గొన్నారు.



## శ్రీ మేధా పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**ధర్పల్లి, విశాలభారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో శ్రీ మేధా హైస్కూల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా బుధవారం రాఖీ పౌర్ణమి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మదన్ సురేష్ మాట్లాడుతూ.. గురువారం రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా శ్రీ మేధా స్కూల్లో రాఖీ పౌర్ణమి ఉత్సవాలు విద్యార్థి, విద్యార్థులతో నిర్వహించామని అన్నారు. అనంతరం స్థానిక ఎస్సై వంశీ కృష్ణ రెడ్డికి, పోలీసులకు రాఖీ కట్టించమన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కూడా ఇలా రాఖీ పౌర్ణమి వేడుకలు పాఠశాలలో జరిపి రాఖి పండగ విశిష్టతను, గొప్పతనం తెలిసే విధంగా విద్యార్థినిలతో విద్యార్థులకు రాఖీ కట్టించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమేద కరస్పండెంట్ మదన్ సురేష్, ప్రిన్సిపాల్ జయరెడ్డి , ఉపాధ్యాయులు అరవింద్, రమాదేవి, అశ్విని, శృతి, సోనీ, స్రవంతి, కృషిత, అనీషా, రాసగ్న, మయూరి, రిషిక, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు కడియం శ్రీహరి పరామర్శ

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని తిడుగు గ్రామంలో వాసం కృష్ణమూర్తి తల్లి మల్లికాంబ మృతి చెందగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అలాగే మండల కేంద్రంలో సంగ లక్ష్మినారాయణ, మంచాల సాంబరాజు, సూరారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సికిందర్, తీగారంలో ఉద్దేమారి వెంకటస్వామి, కూస వెంకటయ్యలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, సీనియర్ నాయకులు కుల్ల మోహన్ రావు, ఇల్లందుల శ్రీనివాస్, ఎంపీటీసీ శివయ్య, స్వామి, ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కాల్చిపడేస్తా అని వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని భీమ్‌గల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు భీమ్‌గల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు నాగేంద్ర బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధిగా ఉండి ప్రతిపక్ష పార్టీ నాయకులను కాల్చిపారేస్తా అని అనడం తీవ్రమైన చర్యగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి దిగజారి వీధి రౌడీల మాట్లాడడం బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఎమ్మెల్యే పైకేసు నమోదు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, ఏన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు కన్నా, సురేష్, కిసాన్ కాంగ్రెస్ శివ, జాన్సన్, రాజు, సంజయ్, తరుణ్, గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ‘ఓటర్ హెల్ప్ లైన్’ ను వినియోగించుకోవాలి

**ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రతీక్ జైన్**

**మణుగూరు, విశాల భారతి :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, పినపాక నియోజకవర్గం ఓటర్లు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం స్థానిక సహాయ ఓటర్ నమోదు అధికారి , తహసీల్దార్ మణుగూరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 21 న పబ్లికేషన్ అయిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు, వినతులు ఉన్నచో దరఖాస్తు చేసుకోవాలనీ, అదేవిధంగా సెప్టెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా లేదా ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈవీఎం మరియు



వీవీప్యాట్ ద్వారా ఎలా ఓటు వేయాలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తసిల్దార్ రాఘవరెడ్డి, ఆర్ ఐ లు లీలావతి, శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు ముత్తయ్య, గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గోలి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన నాయకులు

**ఆమనగల్లు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గా ఇటీవల నియామకమైన గోలి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వస్పుల జంగయ్య, మాజీ ఎంపిటిసి సభ్యుడు సీనియర్ నాయకుడు గుర్రం కేశవులు, ఆమనగల్లు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కోట కృష్ణయ్య తదితరులు గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## కొండాపూర్ లో ఐడియల్ కిచన్ ఏర్పాటు

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియల్ కిచెన్ టిఫిన్ సెంటర్ ను మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం

**బిజెపి, కాంగ్రెస్ నుండి వందమంది కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక**

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రామచందర్ ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువత బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్క గడపకు ముఖ్యమంత్రి చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత ఇటువైపు చూస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పెట్ డివిజన్ గౌరవాధ్యక్షుడు వాలా హరీష్ రావు, నాయకులు నాయినేని చంద్రకాంతరావు, ప్రసాద్,కాశీనాథ్ యాదవ్, శ్రీనివాస్, కోనేరు ప్రసాద్, వెంకట నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆమనగల్లు, విశాల భారతి :** గ్యాస్ సిలిండర్ ధర తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఆమనగల్లు, తలకొండపల్లి మండల కేంద్రాలలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉజ్వల వినియోగదారులకు 400, గృహ వినియోగదారులకు 200 రూపాయలు తగ్గించి 33 కోట్ల వినియోగదారులైన పేదలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, నియోజకవర్గం కో కన్వీనర్ గోరంటి నర్సింహ, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, దుడ్డు కృష్ణ యాదవ్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కండె. సాయి, కల్వకుర్తి నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ రవి రాథోడ్, బిజెపి సీనియర్ నాయకులు బుచ్చయ్య, పద్మ ప్రశాంత్, హనుమంతు సీతారాం, జితేందర్, శేఖర్, రవి, పత్య నాయక్, రాంపాల్,



## యువత ఎదుగుదలకు క్రీడలు తప్పనిసరి

**షాద్ నగర్, విశాల భారతి:** యువకుల శక్తిని సరైన దిశలో పెట్టుబడిగా పెడితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, యువత ఎదుగుదలకు క్రీడలు తప్పనిసరి అని కేశంపేట జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను ప్రతికూల ప్రభావాల నుండి రక్షించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. క్రీడలు క్రమశిక్షణను, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని, "నెవర్ గివ్ అప్" అని, అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, ఇంచార్జి ఎంఈఓ మనోహర్, హెచ్ఎం రసూల్, ఆదర్శ విద్యాలయం ప్రిన్సిపల్ వెంకట రెడ్డి, పిఈటి యాదయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఇచ్చిన గొప్ప వరం పౌర హక్కులు

**మేడ్చల్, విశాల భారతి:** మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర మండల ఎంపీపీ దాసరి ఎల్లుభాయ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఇచ్చిన ఈ హక్కులను బట్టి మేము ఇప్పటికీ అన్ని రంగాల్లో రాణిస్తున్నాము. అంబేద్కర్ లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉండేది. భారతదేశంలో అంబేద్కర్ ఇచ్చిన హక్కులను బట్టి ఇప్పటి తరం ప్రజలందరికీ సమానత్వాన్ని చాటిచెప్పిన వ్యక్తి పౌర హక్కులను అందరికీ సమానంగా చూసిన మహానుభావుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ మాత్రమేనని.. అదే అంబేద్కర్ మాటల్ని శిరసావహిస్తే ప్రపంచంలో మనమే ఆదర్శవంతులుగా నిలబడే ఖ్యాతి సంపాదించుకోవచ్చు అని ఎంపీపీ దాసరి ఎల్లుభాయ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంరక్షణ అధికారి మాణిక్యం, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎస్సై చంద్రశేఖర్, సర్పంచ్ బాలమణి, వార్డ్ మెంబర్ ఉప్పలయ్య, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడి రవి ఎంపీటీసీ డప్పు సాయిబాబు, పీటర్, డేవిడ్, మేడి రాజు,తదితరులు పాల్గొన్నారు



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవితం

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమితి సింగారం పరిధిలోని పద్మశాలీ సంఘం భవనంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గాయత్రి పూజ, యజ్ఞోపవిత కార్యక్రమాలు అధ్యక్షుడు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలీల జంధ్యం విశిష్టత పూజారి వెంకటేశ్వర్లు కుల బాంధవులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ కుటుంబంలోని నలుగురు ఐక్యతతో ఉంటే కుటుంబం బలంగా ఉంటుందన్నారు. మన మందరం ఐక్యతతో బలమైన శక్తిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపద్మశాలి సంక్షేమ సంఘం సెక్రటరీ కోట శ్రీనివాస్, మహేశ్వరపు రమేష్, కొలిపాక ప్రభాకర్, వెన్నం వెంకట్రావు, కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, దాసరి విశేషం, చాడ శ్రీనివాస్ సిరిపురం కోటేశ్వరరావు , తుమ్మ లక్ష్మీనారాయణ జాగీరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి రాఖి కట్టిన మున్సిపల్ చైర్మన్



**బెల్లంపల్లి, విశాల భారతి:** రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకి మున్సిపల్ చైర్మన్ శ్వేత , కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, మహిళలు కార్యకర్తలు రాఖీ కట్టారు.





# సీతారామాలయ ప్రారంభోత్సవంపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

**అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులకు ఆదేశం**

**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మీడి గ్రామంలో మరో భద్రాద్రి గా రూపుదిద్దుకుంటున్న సీతారామ చంద్రస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవానికి సెప్టెంబర్ 4న సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా రానున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 4 రోజుల పాటు జరిగే ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల కోసం అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. నాలుగు రోజులపాటు వల్మీడి రాములోరి గుట్ట మీదే కాదు. గ్రామంతో సహా, చుట్టు పక్కల గల అన్ని గ్రామాల్లోనూ పండుగ వాతావరణం ఉట్టిపడేలా మామిడి తోరణాల అలంకరణలు జరగున్నాయి. ఇంకా జరగాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు, సలహాలుఇచ్చారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుజరగాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ, ఆది కావ్యంగా కీర్తి నందుకున్న రామాయణాన్ని రాసిన వాల్మీకి వల్మీడికి చెందిన వాడుగా చరిత్ర బెబుతున్నది. ఇక్కడి మునుల గుట్ట మీద వాల్మీకి తపస్సు చేసేవాడట. ఆ పక్కనే ఉన్నరాములోరి గుడి మీద రాముడు, సీత ఉండేవారట. రాముడు, సీత స్వయంభువులుగా వెలిశారని, ఆయన పాదాలు కూడా ఇక్కడ ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. ఆ రెండు గుట్టల మధ్యవాల్మీకి పురం ఉండేదని, కాల క్రమంలో అక్కడి ప్రజలంతా వల్మీడి గ్రామాన్ని నిర్మించుకున్నారని చెబుతారు. ఇక ఇక్కడికి కూతవేటు దూరంలోనే మహాకవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతనల జన్మస్థానాలున్నాయి. ఇంత పురాతన సాహిత్య చరిత్ర ఉన్న ప్రాంతం ఈ భూమి మీద మరోటి లేదు.

**పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి**

ఆర్టీసీ పోలీసు ఇతర అధికారులు గుట్ట సమీపంలో కింది భాగంలో పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముందుగానే తగు స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసి వాహన సంబంధమైన సమస్యలేవీ రాకుండా రద్దీకి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, ఎసిపి సురేష్ కుమార్, ఆర్టీసీ, విద్యుత్, మంచినీటి సరఫరా, పోలీసు, పంచాయతీరాజ్, దేవాదాయ, డి ఆర్ డి ఓ వంటి వివిధ శాఖల అధికారులు మహిళలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహా ధర్నా ను సక్సెస్ చేయండి

**పాలకుర్తి, విశాల భారతి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1 వ తేదీన హైదరాబాదు లో జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని యూఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానం మీద స్పష్టత ను ఇవ్వాలని నూతన పీఆర్సీ కోసం కమిటీ వేయాలని ఆగస్టు 1 నుంచి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో తెచ్చిన ఎన్ఈపీ 2020 ని రద్దుచేయాలని ఇన్కమ్ టాక్స్ పరిధి ని 8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1 వ తేదీన హైదరాబాదు లో జరిగే మహా ధ డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 న జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి భాగస్వామ్య సంఘాల బాధ్యులు జిల్లా ఉపాధ్యక్షురాలు టి హేమలత,వి బాబయ్య సిహెచ్ రమేష్ ఇమ్మడి అశోక్ వెంకటేశ్వర్లు వెంకటనర్సయ్య, చిదురాల శ్రీనివాస్ ఎం డి షరీఫ్ డి రాములు తోట వెంకట్ శాగా నర్సయ్య గంధసిరి ప్రసాద్ వై విజయరాణి ఆర్ సరస్వతి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలి

**మున్సిపల్‌సిబ్బందికి రాఖీ కట్టిన ఝాన్సీ రెడ్డి**

**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి :** తొర్రూర్ పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తొర్రూర్ మున్సిపాలిటీ సిబ్బందితో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బందికి రాఖీలను కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే లక్ష్యం



**తుంగతుర్తి, విశాల భారతి :** కార్మిక సంక్షేమమే లక్ష్యం అని బిఆర్ఎస్కెవి మండల ఉపాధ్యక్షులు గడ్డం సోమేష్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన బి.ఆర్.ఎస్. కే.వి,సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల 1తారీఖున జరుపుకునే టిఆర్ఎస్కెవి కార్మిక ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటుచేసుకుటున్నామని అదేవిధంగా సెప్టెంబర్ ఒకటో తారీకున జరిగే భవన నిర్మాణ కార్మికుల తో పాటు డ్రైవర్ల ఆత్మీయ సమావేశాన్ని కూడా నిర్వహించుకోవడం జరుగుతుంది కాబట్టి అత్యధిక సంఖ్యలో మండల కార్మిక లోకమంతా హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్.ఎస్కెవి భవన నిర్మాణ అధ్యక్షులు బొంకూరి శ్రీను మరియు కార్మికులు పాల్గొన్నారు.

# 'అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు'



**మోతె , విశాల భారతి:** అక్రమ అరెస్టులతో మనుగడ సాగించ లేరని బీఎస్పీ మండల కన్వీనర్ ఏపూరు సాయి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ. ఉదయం ఐదు గంటలకు నిద్రిస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు జనాభా దామాషా ప్రకారం మేమంతా మందిమో మాకు అన్ని సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన వాదం బలపడున్న వేల యస్సి ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రాజ్యాధకారం దక్కాలని అర్ యస్పి వెంటే మేము పయనిస్తున్న మని . బడుగు బలహీవర్గాల ను అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరని రాబోయే ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటుకుంటారు తెలిపారు ఈ కార్యక్రమం లో గురీజాల, నాగరాజు పవన్, తదితరులు పాల్గొన్నారు.



# కృషి ఐటీఐ కాలేజీలో ఓటరు అవగాహన సదస్సు

**భువనగిరి టౌన్, విశాల భారతి :** స్థానిక కృషి ఐటీఐ కాలేజీలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి భువనగిరి తహసీల్దార్‌వీరా రెడ్డి నాయబ్ తహసీల్దార్ రుక్మిద్దీన్ , కృషి ఐటీఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం భువనగిరి తాసిల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని సూచించారు. నాయబ్ తాసిల్దార్ రుక్మొద్దీన్ మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే యువతీ యువకుల కు గ్రామాలలోని పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక ఓటు హక్కు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు చేయనున్నట్లు ఒకటి అక్టోబర్ 2023 నాటికి 18 ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందని యువతీ యువకులు జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృషి ఐటిఐ కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు రాజ్యాంగం మీకు కల్పించిన ఓటు అనే హక్కును మీరు కచ్చితంగా నమోదు చేసుకొని విధిగా పోలింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈరోజు మన కృషి ఐటిఐ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈవీఎం పనితీరుపై కూడా అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి భువనగిరి తాసిల్దార్ వీరారెడ్డి గారికి మరియు నాయబ్ తాసిల్దార్ రుక్మొద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యాదవుల జోలీకి వస్తే సహించం

**ఎంపీటీసీ నోముల జనార్దన్ యాదవ్**



**శాలిగౌరారం, విశాలభారతి :** యాదవుల జోలికి వస్తే సహించేది లేదని మాదారం ఎంపిటిసి నోముల జనార్ధన్ యాదవ్ అన్నారు .ఈ సందర్భంగా నోముల జనార్ధన్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్వర్ రెడ్డి యాదవ సామాజిక వర్గానికి చెందిన డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ కేసులను పెట్టిస్తున్నారని, యాదవ సామాజిక వర్గానికి చెందిన వట్టే జానయ్యను రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని పెట్టాలని వట్టే జానయ్య యాదవ్ అడగడమే పాపం అయ్యిందన్నారు. ఒట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల మంత్రి జగదీశ్వర్ రెడ్డికి సూర్యాపేట నియోజకవర్గంలో యాదవులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**జఫర్ గడ్, విశాల భారతి :** మండలంలోని కునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష వ్రాయబోయే 8వ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ సంస్థ వ్యవస్థాపకులు హిమజా రెడ్డి రూ.5వేల విలువైన విజిఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్స్ సాధిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేందుకు ఈ సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ అందజేశారు.గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ లో పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.సంస్థ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి చేతుల మీదుగా ఈ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ హోప్ ఫర్ లైఫ్ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎల్లాచారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రమేష్‌బాబు, రవి ,వేణుగోపాల్,సిరాజ్, కరుణశ్రీ ,శంకర్,ఉమామహేశ్వరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరిస్తాం: కిషన్‌రెడ్డి

**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 10వ వార్డుకు చెందిన పలు కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేను స్థానికులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచులు కందాడ లక్ష్మారెడ్డి, చెవుల దశరథ, దండుమైలారం మాజీ సర్పంచ్ జగన్నాధం, చెక్క బాలనర్సింహా, చెక్క సుధాకర్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ గౌడ్, జగన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటయ్య, రవీందర్, భూపతి రాజు, శ్రీనివాస్, మాల్యాద్రి పాల్గొన్నారు.

# అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



**మునగాల, విశాల భారతి:** మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణం కేఎల్ఆర్ కోమరబండకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమార్తె శారియ అజ్రా పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, అనాథలకు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత అన్వర్ మాట్లాడుతూ ఆశ్రమంలో మా పాప పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమ చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, బరాకత్ గూడెం మాజీ సర్పంచ్ డాక్టర్ నరాల రుక్మారావు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, షేక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో బహుజన రాజ్యాన్ని ఆపలేరు

- డిసిఎంహెచ్ చైర్మెన్ వట్టే జానయ్య పై అక్రమ కేసులు కొట్టివేయాలి
- బీఎస్పీ నాయకుల అరెస్ట్ అర్వపల్లి పిఎస్ కి తరలింపు

**నకిరేకల్,విశాలభారతి:** అక్రమ అరెస్టులతో బహుజన రాజ్యాన్ని ఆపలేరని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంహెచ్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీష్ రెడ్డి ప్రోద్బలంతో పెట్టిన అక్రమ కేసుల తీరును నిరసిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.అర్ఎస్ ప్రవీణ్ కుమార్ చలో సూర్యాపేట కి పిలుపు నివ్వడంతో నకిరేకల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో బయలుదేరిన ఇంచార్జి మేడి ప్రియదర్శిని ని నియోజకవర్గ నాయకులనీ పోలీసులు మార్గ మధ్యలో జనగాం క్రాస్ రోడ్ దగ్గర అరెస్టు చేసి అర్వపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ బీసీ నాయకులు వట్టే జానయ్య యాదవ్ పై దాదాపు 170 అక్రమ కేసులు పెడుతూ వేధించడం చాలా సిగ్గుచేటని బీసీలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి బీసీలను రాజకీయం గా ఎదగకుండా వారిని అణచివేయడం లో భాగంగానే ఈ అరెస్టులకు తెర లేపారని వెంటనే తెలంగాణ ప్రభుత్వం వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాల ని లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజనుల మంత ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఈ దగాకోరు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని తో పాటు నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజక వర్గం ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహా యాదవ్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించింది

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కెనాల్ పై సంపద వనాల కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరిత హారం అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం, గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఉపేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ కందికొండ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, ఇరిగేషన్ అధికారులు, అటవీశాఖ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 10న ఈప్టు సదస్సును సక్సెస్ చేయండి

**ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు ఎండీ గౌస్ పిలుపు**

**మణుగూరు, విశాల భారతి :** సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పై ఈనెల 10వ తేదీన ఇల్లందులో నిర్వహించే ఐఎఫ్టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం డి గౌస్ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరు ఏరియాలోని సి టైప్ కాలనీ కార్మికులతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారి సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమాన్ని నిర్మించేందుకు ఈ నెల 10వ తేదీన ఇల్లందులో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కావున ఈ సదస్సులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవి లక్ష్మి సీత ఫాతిమా అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఉప్పల్ బగాయతులోసంచార జాతుల ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ
- బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు



**ఉప్పల్ ,విశాలభారతి:** అభివృద్ధి సంక్షేమములో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ ఎంబీసీ చంచాల కులాలకు ఖరీదు అనే స్థలాల్లో ఆత్మగౌరవ భవనాలను వందలాది కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఉప్పల్ బగాయతులో సంచార జాతులకు (ఎంబీసీ కులాలు ) 10 ఎకరాల భూమి 10 కోట్ల రూపాయలతో చేపట్టిన ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గతంలో ఏ పాలకులు కూడా సంచార జాతులకు న్యాయం జరగలేదని, సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత అన్ని కులాలకు సముచిత న్యాయం కల్పించేందుకు బీసీలకు ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ సీఈవో హాలో కుమార్, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సంచార జాతుల ఆత్మగౌరవం పెంచింది సీఎం కేసీఆర్ : వీరభద్రీయ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి భూపతి కుమార్**

తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతుల్లో 36 కులాలలో ఒకటైన వీరభద్రీయ కులం ఒకటి, రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నుకోబడిన మహంకాళి భూపతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంచార జాతులను గుర్తించి వారి అభివృద్ధి సంక్షేమానికై ఎంబీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంచార జాతులకు (ఎంబీసీ కులాలకు ) ఆత్మగౌరవ భవనాలకు పది కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల వీరబద్రీయ సంఘం తరపున సంచార జాతులకు సంఘాల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంబీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు రుణాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మంచి సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కోరారు. ఎంబీసీ కార్పొరేషన్ లో సంచార జాతులకు నామినేటెడ్ పోస్టు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీరబద్రీయ కుల సంఘం ప్రధాన కార్యదర్శి కర్నే సురేందర్, కోశాధికారి కడారి యాదగిరి ఎంబీసీ కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ లను విస్మరించింది

**శాలిగౌరారం, విశాలభారతి :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సీట్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కుంభం నరసింహ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదన ప్రకారం బీసీలకు 45 నుంచి 55 సీట్ల వరకు కేటాయించాలని కేవలం 23 సీట్లు ఇచ్చి బీసీలను అవమానపరిచారని అన్నారు తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాలకు 60 సీట్లు ఇచ్చి బీసీలను విస్మరించిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.



## మండల పాస్టర్స్ ఫెలోషిప్ కొత్త కార్యవర్గం ఎన్నిక

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా స్థానిక వల్ల గ్రామంలో నిర్వహించిన పాస్టర్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ శానంసన్, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిగా పాయిలి సాల్మన్,జార్జి ఉపాధ్యక్షులుగా మురళి, సహాయ కార్యదర్శిగా రూప కోశాధికారిగా శానం బాబు కార్యవర్గ సభ్యులుగా ఏసురత్నం జయపాల్ నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పాస్టర్లకు వేతనాలు ఇవ్వాలి




**మునగాల, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలోని హిందూ అర్చకులకు, ముస్లిం ఇమామ్ లకు వేతనాలు ఇస్తున్నట్లు క్రైస్తవ పాస్టర్లకు వేతనాలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ యూత్ కన్వీనర్ జె.జె. సామ్యూల్ సన్ బుధవారం ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రైస్తవుల త్యాగం మరువలేనిదని, అన్ని సంఘాల మాదిరిగానే ర్యాలీలు ధర్నాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో మమేకమయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ఒకటో రెండో పథకాలు ప్రవేశపెట్టి పర్వాలేదు అనిపించుకుందన్నారు. అయితే మారుమూల ప్రాంతాల్లో చాలీచాలని క్రైస్తవ విశ్వాసుల ప్రోత్సాహాలతో జీవనం సాగిస్తున్న పాస్టర్ లకు మాత్రం వేతనాలు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. సమాజంలో శాంతి కోసం నిత్యం ప్రార్ధనలు చేస్తున్న పాస్టర్ల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చర్చిల నిర్మాణానికి, చర్చి కాంపౌండ్ ల నిర్మాణం, క్రైస్తవ సమాధుల స్థలాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు అందించాలని ఈ సందర్భంగా కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు, క్రైస్తవ పాస్టర్లకు మంచి చేస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. క్రైస్తవులకు మంచి చేసే వ్యక్తిని ఎన్నుకోవడంలో క్రైస్తవుల పాత్ర ఎంతో ప్రాముఖ్యం అని పేర్కొన్నారు.

## ఏషియన్ గేమ్స్ గోల్డ్ మెడల్ విజేతకు సన్మానం



**భద్రాచలం, విశాల భారతి:** ఆగస్టు 26, 27 తేదీలలో బెంగళూరులో జరిగిన సౌత్ ఏషియన్ గేమ్స్ లో కర్ర సాము పోటీలలో బంగారు పతకం సాధించిన మామిడి హారికను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని రాజుపేట కాలనీకి చెందిన మామిడి వీరభద్రం విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె హారిక ఇటీవల డిగ్రీ పూర్తి చేసి బీఎల్ఐసీ ( లైబ్రరీ కంప్యూటర్ సైన్స్) కోర్సును అభ్యసిస్తోంది. ఓ పక్క ప్రభుత్వ పరీక్షలకు సిద్ధమవుతూనే కర్ర సాము పోటీలలో కూడా, గతంలో ఎన్నోసార్లు పథకాలు సాధించి ఈసారి బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. బెంగళూరులో జరిగిన కర్ర సామ పోటీలలో, 8 దేశాలు తలపడగా ఇండియా తరపున బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది. హారికను గుండాల ఎంపీటీసీ, గాలి రామ్మోహన్ రావు (జాతీయస్థాయి బంగారు పతక విజేత ) ఇద్దరూ అభినందించారు.

## విద్యుత్ బిల్లు బకాయిలను వెంటనే చెల్లించాలి



కోదాడ, విశాల భారతి:
పేదవాడికి వైద్య సేవలను అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కరెంటు బకాయిలు చెల్లించకపోవడంతో కరెంట్ కలెక్షన్ తొలగిస్తున్న పరిస్థితి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొంది అని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవత్ రవి అన్నారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లక్షన్నర కరెంట్ బిల్లు బకాయి ఉండటంతో కరెంట్ కలెక్షన్ తొలగించి బకాయి చెల్లించగానే తిరిగి పునరుద్ధరించారని తెలిపారు. ఇదేవిధంగా జిల్లాలో అనేక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇదే సమస్య నెలకొని ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి వైద్య అందించాలని ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పుతున్నట్లు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కరెంట్ బిల్లులు బకాయిలు ఉండటం మూలంగా విద్యుత్ కలెక్షన్లు తొలగించే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కలెక్షన్ తొలగించడంతో ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు ఏ విధంగా అందించాలని వారు ప్రశ్నించారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని కరెంట్ బిల్లు బకాయిలను చెల్లించి పేద ప్రజలకు వైద్యం సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఆరోగ్య కేంద్రంకు ఇన్వెటర్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.



## శ్రీరంగపురంలో గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం

**కోదాడ, విశాల భారతి :** కోదాడ పురపాలక సంఘం పరిధిలోని శ్రీరంగ పురం గ్రామంలో 31న జరుగబోయే బొడ్రాయి పున ప్రతిష్ట, గ్రామదేవతల ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా విగ్రహాలకు మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో తరలివచ్చి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రోత్సవాల మధ్య గ్రామంలోని యాగశాల వద్ద జలాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గురువారం నిర్వహించే బొడ్రాయి మరియు గ్రామదేవతల పున ప్రతిష్టకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, బొడ్రాయి జాతర విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వర రావు, కందుల చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ వనపర్తి సోమమ్మ పిచ్చయ్య, బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి 'పథకంలో దివ్యాంగులకు రిజర్వేషన్లు ఇవ్వాలి

**మునగాల, విశాల భారతి:** గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 10% రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి ఇల్లు పంపిణీ చేశారు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహలక్ష్మి పథకంలో రిజర్వేషన్లపై స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కుటుంబ స్థితిగతులను గుర్తించి పేదవారికి ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల జోక్యం మూలంగా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని వారున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల తొత్తులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందే విధంగా చేస్తున్నారు తప్ప అసలైన పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు, గృహలక్ష్మి పంపిణీలు రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారుల పర్యవేక్షణలో అర్హులైన లబ్ధిదారులకు అందించాలని కోరారు. లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి భాష్యం వంశి యాదవ్, నవీన్ ముదిరాజ్, శ్రీకాంత్ వర్మ, సువర్ణ చారి, కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




**చిట్యాల, విశాల భారతి :** చిట్యాల పట్టణంలో స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రత్యేకంగా ఉన్న రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తాము స్వహస్తాలతో తయారు చేసిన రాఖీలను తోటి విద్యార్థులకు కట్టారు అనంతరం పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణు గోపాల్ రెడ్డి విద్యార్థులకు రాఖీ పండగ ప్రాముఖ్యత ను తెలియజేస్తూ రాఖీ పౌర్ణమి అంటే మహిళలు తమతో పాటు జన్మించిన అన్నదమ్ముల రక్షణ గా వారికి రక్షను కట్టి ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, ఏ.ఓ పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాగార్జున హైస్కూల్ లో ఘనంగా రాఖీ ఉత్సవాలు

**నూతనకల్, విశాల భారతి:** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలచే విద్యార్థులకు రాఖీ కట్టించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రాఖీ పండుగ సోదరీ సోదరీమణులకు గొప్ప నైనా ప్రేమానురాగాలను పంచే పండుగ అని ఈ పండుగకు కుల మత భేదాలు ఏమి ఉండవని అందరూ సోదర భావంతో ఈ పండుగను జరుపుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.రాఖీ పండుగ విశిష్టతను వారికి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,రాజేశ్వరి, రామన్న,రమేష్,సాయిరాం, వీరన్న,యశ్వంత్,రాము,శ్రీలత, మౌనిక,రాజేశ్వరి,అనూష, జ్యోత్స్న,సునీత,శృతి ,శ్రేయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్యాస్ ధర తగ్గింపు పై మహిళల హర్షం

**మోడీ ఫొటోకు క్షీరాభిషేకం**

**మహబూబాబాద్/ తొర్రూర్ ,విశాల భారతి :** దేశ వ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు వంట గ్యాస్ ధరను రూ"200/తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండలం అధ్యక్షురాలు శ్రీమతి పల్లె రజిత మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు రక్షాబంధన్ పండుగ కానుకగా గ్యాస్ ధరను తగ్గించారని,పేద ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే నిర్ణయం ప్రధాని మోడీ గారి తీసుకున్నారు అని తెలిపారు. పదికోట్ల మంది ఉజ్వల యోజన లబ్దిదారులకు రూ"400/మేరకు గ్యాస్ ధరను తగ్గించడం హర్షణీయం అని తెలిపారు.33కోట్ల మంది పేద,మద్యతరగతి కుటుంబాలకు,10కోట్ల మంది ఉజ్వల యోజన లబ్దిదారులకు తీవ్ర ఆర్థిక భారం తగ్గించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ నిర్ణయం తీసుకోవడం మహిళా లోకానికి రాఖీ పండుగ శుభ కానుక ఇచ్చినందుకు వారికి మహిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, స్వయంగా పేదరికాన్ని అనుభవించిన వ్యక్తిగా మోడీ గారు అనునిత్యం పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.మహిళలంతా ప్రధాని నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారికి ఎల్లవేళలా అండగా ఉండి వారు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి,సరస్వతి, నాగలక్ష్మి,కీర్తి,యమున,రజియా,వరలక్ష్మి,ఉమ,యశోద,మంజుల,రామతార పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**మహబూబాబాద్/ తొర్రూరు, విశాల భారతి :** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దిడ్డి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ప్రతినిధులు సందర్శించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులకు చదవడం , రాయడం వచ్చేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రయోగాత్మక బోధనకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి, వారి భవితకు బాటలు వేయడానికి ఉన్నతి కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గుగులోతు రాము, హెచ్ఎం బీవీ రావు, ఉపాధ్యాయులు సుధాకరాచారి, దామోదర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముషం జయ కిషన్ ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగదును విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన సైదులు, ఎడ్ల శ్రీశైలం, కసిరెడ్డి రాజు, ఎస్కే అన్వర్ పాల్గొన్నారు




## ‘భగవంత్ కేసరి’ గణేష్ సాంగ్ ప్రోమో

ప్రీగణేష్ చతుర్థి వేడుకలు ప్రారంభమయ్యాయి, ‘భగవంత్ కేసరి’ మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల.. బాబాయ్, అమ్మాయిగా కనిపించారు. అనిల్ రావిపూడి ప్రతి సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కనిపించనున్నారు. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివిల్ అయ్యింది. బాలకృష్ణ, శ్రీలీల.. వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కన్నుల పండగలా వుంది. ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు, మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభమయ్యాయి. ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.

## ఖుషి కోసం కోటి తగ్గింపు!?

ఓ సినిమా భారీ హిట్ అయితే హీరోలు లాభాలు తీసుకోవడం, డిజాస్టర్ అయితే తాము తీసుకున్న రెమ్యునరేషన్ వెనక్కి తిరిగి ఇవ్వడం వంటివి హీరోలు చేయడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ఈ విషయంలో హీరోయిన్లూ తక్కువ కాదని నిరూపించింది స్టార్ హీరోయిన్ సమంత. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ.. విజయ్ దేవరకొండతో కలిసి ఖుషి అనే లవ్, రొమాంటిక్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైన్మెంట్ సినిమా చేసింది. ఈ చిత్రం మరో రెండు రోజుల్లో విడుదల కానున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ జోరులో జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమోషన్స్ లో ఎక్కడ చూసిన హీరో విజయ్ దేవరకొండనే కనిపిస్తున్నారు. సమంత మాత్రం ఎక్కడా కనపడట్లేదు. ఆమె దూరంగానే ఉంటుంది.ఏదో అలా మొక్కుబడిగా అన్నట్టుగా ఒకటి రెండు ఇంటర్వూలు ఇచ్చి, మ్యూజిక్ కన్సర్ట్ లో పాల్గొని అమెరికా వెళ్లిపోయింది. తనకు వీలైనంతవరకు ఆన్ లైన్ లోనే ప్రమోషన్స్ చేస్తుంది తప్ప డైరెక్ట్ గా చేయట్లేదు. అయితే ఆమె అమెరికా వెళ్లడానికి కారణం.. చికిత్సకు అనే ప్రచారం కూడా సాగుతోంది వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ అవ్వాల్సింది. కానీ సమంత అనారోగ్యం కారణంగా చిత్రీకరణ మధ్యలో ఓ ఐదు నెలల పాటు ఆగిపోయింది. సినిమా రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. అసలు ఓ సినిమా ఎంత ఆలస్యమైతే.. నిర్మాతలపై అంత భారం పడుతుంది. వాళ్లు ప్రొడ్యూస్ చేసే డబ్బులపై వడ్డీల(ఒకవేళ ఫైనాన్స్ కు డబ్బులు తీసుకువస్తే) భారం కూడా పడే అవకాశం ఉంటుంది.అందుకే ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని సమంత దర్శకనిర్మాతలకు కాస్త అండగా నిలిచింది. తన వల్ల ఆలస్యమైనందుకు, కలిగిన నష్టానికి పరిహారంగా తన పారితోషికాన్ని కొంత తగ్గించుకుని తీసుకున్నట్లు తెలిసింది. రూ.కోటి రూపాయలు తగ్గించుకుందట. రిలీజ్ కు ముందు అడ్వాన్స్ పోగా.. తాను తీసుకోవాల్సిన మిగితా సొమ్మును మాఫీ చేసినట్టు సమాచారం అందింది. గతంలో శాకుంతలం విషయంలోనూ ఇదే జరిగిందట. ఆ సినిమా నిర్మాత గుణ శేఖర్‌కు ఈ చిత్రం భారీ నష్టాన్ని మిగిల్చింది. ఆ సమయంలోనూ సామ్ కొంత పారితోషికాన్ని తగ్గించుకుని తీసుకుందట. ఇక ఈ విషయం తెలుసుకుంటున్న అభిమానులు సమంతను ప్రశంసిస్తున్నారు. కనీసం ప్రమోషన్స్ హాజరుకాకపోయినా ఆమె పారితోషికాన్ని తగ్గించుకుని నిర్మాతలకు కాస్త భారాన్ని తగ్గించిందని అంటున్నారు. సామ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు.



## రాజా రమ్యం నుంచి లిరికల్ సాంగ్



విగ్నేష్ రెడ్డి గవి, శ్రీ ఆశ్రిత జంటగా నటిస్తున్న సినిమా 'రాజా రమ్యం'. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రనిల్ గౌరీ పాగ రూపొందిస్తున్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ పై కోకొండ జయచందర్ రెడ్డి, సంజయ్ రెడ్డి మరియు అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా 'ఏమి పాపం..' అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. ఏమి పాపం పాటకు సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ సాహిత్యాన్ని అందించడంతో పాటు పాడారు. 'ఏమి పాపం ఏమి పాపమురా...పసిపోరలు పచ్చులాయనురా..ఎవని శాపం ఎవని శాపమురా..అసలెందుకీ హెచ్చు తగ్గులురా..'అంటూ హార్ట్ టచింగ్ లిరిక్స్, ట్యూన్ తో సాగుతుందీ పాట. ఈ పాటను స్వరపర్చి ఎమోషనల్ గా పాడారు చరణ్ అర్జున్. సినిమాలో బాధాకరమైన సందర్భంలో ఈ పాట చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉన్న 'రాజా రమ్యం' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమవుతోంది.



## ‘సైంధవ్’నుంచి మానస్‌గా ఆర్య

విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్ మూవీ ‘సైంధవ్’ ని మెమరబుల్ గా చేయడానికి భారీ తారాగణం ,అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇప్పటివరకు 7 పాత్రలను పరిచయం చేశారు. ఈరోజు సినిమాలోని మరో కీలక పాత్రను రిలీవ్ చేశారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈ చిత్రంలో మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ పాత్రను మానస్‌గా పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఫార్మల్ దుస్తుల్లో స్లిక్, స్టైలిష్ లుక్‌తో చేతిలో మెషిన్ గన్‌తో ఫెరోషియస్ గా కనిపిస్తున్నారు ఆర్య.

## నచ్చినవాడు నుంచి సాంగ్ రిలీజ్ చేసిన దర్శకుడు మారుతి



ఏనుగంటి ఫిల్మ్ జోన్ పతాకం పై లక్ష్మణ్ చిన్నా హీరోగా నటిస్తూ స్వయ దర్శకత్వం వహించిన తొలి చిత్రం "నచ్చినవాడు". సంగీత దర్శకుడు మిజో జోసెఫ్ స్వరపరిచిన పాటలు ఆదిత్య మ్యూజిక్ లో మంచి ట్రేండింగ్ లో ఉన్నాయి. ఇప్పుడు ప్రముఖ గాయకుడు జావేద్ అలీ పాడిన పాట, యువ రచయిత హర్షవర్ధన్ రెడ్డి రచించిన పాట 'ఈ కాలమే' పాటను సక్సెస్ ఫుల్ దర్శకుడు మారుతి విడుదల చేశారు. అనంతరం దర్శకుడు మారుతి మాట్లాడుతూ "మలయాళ సంగీత దర్శకుడు మిజో జోసెఫ్ స్వరపరిచిన 'ఈ కాలమే' పాటను ఇప్పుడు విన్నాను, పాట మంచి ఫీల్ గుడ్ పాటలాగా చాలా బాగుంది. ఈ చిత్రం ట్రైలర్ కూడా చూశాను, చాలా బాగుంది. హీరో, దర్శకుడు, నిర్మాత అయిన లక్ష్మణ్ చిన్న గారికి ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుంది అని భావిస్తున్నాను. టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. హీరో, దర్శక నిర్మాత లక్ష్మణ్ చిన్నా మాట్లాడుతూ "నచ్చినవాడు" చిత్రం నుంచి ఈ రోజు 'ఈ కాలమే' అనే పాటను దర్శకుడు మారుతి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ పాట నా చిత్రానికి ప్రాణం లాంటిది. ఇంతటి అద్భుతమైన పాటను స్వరపరిచిన మిజో జోసెఫ్ గారికి మరియు ఈ పాటను విడుదల చేసిన దర్శకుడు మారుతీ కి ధన్యవాదాలు. మా చిత్రంలోని పాటలు అని ఆదిత్య మ్యూజిక్ లో ఉన్నాయి, చూసి మమ్మల్ని ఆశీర్వదించండి. త్వరలోనే మా చిత్రాన్ని విడుదల చేస్తాం" అని తెలిపారు.

...

## నవంబర్ 2న మా ఊరి పొలిమేర -2



శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతోన్న చిత్రం `మా ఊరి పొలిమేర2`. డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని నవంబర్ 2న గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ... ``మా ఊరి పొలిమేర` మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్టయిందో అందరికీ తెలిసిందే. సెకండ్ పార్ట్ పై ఇప్పటికే భారీ అంచానాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్ తో చేశాం. ఇటీవల మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ చేతుల మీదుగా విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రతి విషయంలో ఎంతో కేర్ తీసుకుని మా దర్శకుడు `మా ఊరి పొలిమేర2` పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తున్నారు. నవంబర్ 2న సినిమాను గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం`` అన్నారు. దర్శకుడు డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ...``గ్రామీణ నేపథ్యంలో జరిగే మర్డర్ మిస్టరీకి బ్లాక్ మ్యాజిక్ అంశాన్ని జోడించి `మా ఊరి పొలిమేర2` చిత్రాన్ని తెరకెక్కించాం. మొదటి పార్ట్ కన్నా సెకండ్ పార్ట్ ఇంకా ఎంతో ఇంట్రస్టింగ్ గా ఉండబోతుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పాడేరు, కేరళ, ఉత్తరాఖండ్ లో షూటింగ్ చేశాము. మా నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా నేను అడిగిన ప్రతిదీ సమకూర్చుతూ సినిమా క్వాలిటీగా రావడానికి సహకరిస్తున్నారు. సత్యం రాజేష్, కామాక్షి అద్భుతంగా నటించారు. నవంబర్ 2న మా సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది`` అన్నారు.



## ‘స్కంద’నుంచి సెలబ్రేషన్ సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘స్కంద’- ది ఎటాకర్ విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండవ పాట మాస్ ఫోక్ నంబర్. ఈ రోజు, మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్- డుమ్మరే డుమ్మా సాంగ్ ని విడుదల చేశారు. ఎస్ తమన్ డిఫరెంట్ సిట్యువేషన్స్ కి డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు. ఇప్పుడు సెలబ్రేషన్స్ వైబ్‌లతో డుమ్మరే డుమ్మా పాటని నింపారు. ఇది పల్లె అందాన్ని,కుటుంబ సభ్యుల మధ్య గొప్ప బంధాన్ని చూపిస్తోంది. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రజంట్ చేస్తోంది. ఎస్ఎస్ థమన్ అందించిన ట్యూన్ లానే విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. కళ్యాణ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించగా, అర్మాన్ మాలిక్ , అయ్యన్ ప్రణతి ఆహ్లాదకరంగా పాడారు. ఈ పాటలో రామ్, సాయి మంజ్రేకర్ తో పాటు శ్రీకాంత్, గౌతమి , ఇతర కుటుంబ సభ్యులు కూడా సందడి చేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.